RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -171 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 13 ఏప్రిల్ 2025

## రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

- నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం
- ఢిల్లీ, ముంబై, లక్నోలలోని ఆస్తులు జప్తునకు రంగం సిద్ధం
- నకిలీ విరాళాలు, అద్దెల ద్వారా అక్రమంగా సంపాదించారని ఈడీ ఆరోపణ




న్యూ ఢిల్లీ ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :
నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించింది. నేషనల్ హెరాల్డ్‌ను ప్రచురించే ఏజేఎల్ సంస్థను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున వాటా ఉంది. మిగతాది 2లో...

## బిల్లులపై నిర్ణయానికి 3 నెలల గడువు



### రాష్ట్రపతికి డెడ్ లైన్ విధించిన సుప్రీంకోర్టు...

- గడువు దాటితే కారణాలు చెప్పాలన్న సుప్రీంకోర్టు.
- రాష్ట్రపతి తిరస్కరిస్తే కోర్టును ఆశ్రయించవచ్చని ప్రభుత్వాలకు సూచన
- మంత్రి మండలి సలహా మేరకే గవర్నర్ల నిర్ణయాలు ఉండాలని స్పష్టీకరణ
- తమిళనాడు ప్రభుత్వ పిటిషన్ పై విచారణలో సుప్రం కీలక వ్యాఖ్యలు



న్యూ ఢిల్లీ ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :
ఇకపై బిల్లుల ఆమోదంలో జాప్యానికి తావుండరాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను గవర్నర్‌లు నిర్ణీత సమయంలో ఆమోదించాల్సిందేనని ఉద్ఘాటించింది. లేదంటే వారి చర్యలను న్యాయ సమీక్షకు గురిచేస్తామని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన బిల్లులను కూడా మూడు నెలల్లోపు పరిష్కరించాలని ఆదేశించింది. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానం నేడు సంచలన తీర్పు వెలువరించింది. మిగతా 2లో

## వనజీవి రామయ్య ఇక లేరు

**గుండెపోటుతో కన్నుమూత**

**కోటికిపైగా మొక్కలు నాటి దేశ విదేశాల్లో ఖ్యాతి**



ఖమ్మం, ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి : అశోకుడు మొక్కలు నాటించాడనే సంగతి పుస్తకాలకే ఎందుకు పరిమితమవ్వాలి? ఆ చొరవను మనం ఆచరణలోనూ చూపలేమా? అనే గొప్ప సామాజిక స్పృహ ఆయనది! బొమ్మలతో ఆడుకునే ఐదేళ్ల ప్రాయంలో పచ్చదనం మీద ప్రేమతో మొక్కలు నాటారాయన! మొక్కలు నాటేందుకు ఖర్చుల కోసం కొంతభూమిని అమ్మేందుకూ వెనుకాడలేదాయన! పుటుక నీది.. చావు నీది బతుకంతా దేశానిది అని కాళోజీ అంటే.. బతుకంతా ప్రకృతి సేవలోనే గడిపి.. మొక్కలు నాటడాన్ని, వాటిని పరిరక్షించడాన్నే కర్తవ్యంగా భావించి.. ఏకంగా కోటికిపైగా మొక్కలు నాటి వనజీవిగా పేరొందిన దరిపల్లి రామయ్య (79) కన్నుమూశారు. మిగతాది 2లో...

## 33 మందితో వైసీపీ రాజకీయ సలహా సంఘం...

**కన్వీనర్ గా సజ్జలపీఏసీని ప్రకటించిన జగన్**

**వైసీపీ కీలకనేతలందరికీ స్థానం**

**శాశ్వత ఆహ్వానితులుగా పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు**



అమరావతి, ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :
వైసీపీ అధినేత జగన్ ఇవాళ తమ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీని ప్రకటించారు. ఈ పీఏసీలో 33 మంది సభ్యులు ఉన్నారు. ఎంపీలు అవినాశ్ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రులు రోజా, విడదల రజని, కొడాలి నాని, మిగతాది 2లో...

## జమిలి ఎన్నికలతో సుస్థిర పాలన

**ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడంలేదు: వెంకయ్య**




2లో

## అది రోడ్డు ప్రమాదమే

**పాస్టర్ ప్రవీణ్ మృతిపై పోలీసుల స్పష్టీకరణ**

- ప్రమాద సమయంలో పనిచేయని బుల్లెట్ హెడ్‌లైట్..
- హైవే పక్కన కంకరపైకి వెళ్లడంతో స్కిడ్ అయిన బైకు
- ఆయనపై పడిన బుల్లెట్
- ఏ వాహనమూ ఢీ కొట్టలేదు
- 100 మందిని విచారించాం
- 400 సీసీ ఫుటేజీల పరిశీలన
- దర్యాప్తుపై ప్రవీణ్ కుటుంబ సభ్యులకు నమ్మకం
- ఏలూరు ఐజీ అశోక్ వెల్లడి





2లో

## రేపటి నుంచి భూ భారతి

### మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా..


- ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ, పరిశీలన
- ఆరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు
- తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా లోగో
- ఆరు నెలలపాటు ప్రతి రోజూ సమీక్ష
- ప్రతి మండలంలో సదస్సులు నిర్వహించాలి
- భూ భారతిపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- రేపు శిల్పకళా వేదికలో పోర్టల్ ప్రారంభం



2లో

## బాలికలదే పైచేయి

- ఇంటర్‌లో భారీగా పెరిగిన ఉత్తీర్ణత
- ద్వితీయ సంవత్సరంలో 83 శాతం మంది
- ప్రథమ సంవత్సరంలో 70% మంది పాస్
- గత పదేళ్లతో పోలిస్తే ఈ ఏడాదే అత్యధికం
- టాప్‌లో కృష్ణా... అట్టడుగున అల్లూరి జిల్లా
- రెండు సంవత్సరాల్లోనూ బాలికలదే పైచేయి
- సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కాలేజీలు



అమరావతి,ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :
ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. రెండో సంవత్సరం 83శాతం, మొదటి సంవత్సరం 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలను మంత్రి లోకేశ్ శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేశారు. గత పదేళ్లలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాదే నమోదైంది. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. రెండు సంవత్సరాల్లోనూ బాలుర కంటే బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణత సాధించి సత్తా చాటుకున్నారు. మిగతాది 2లో...



## వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉంటుంది

- చంద్రబాబు సూచనతోనే వక్ఫ్ బిల్లు జేపిసికి
- టిడిపి సూచించిన సవరణలకు ఆమోదం మా విజయమే
- రెండు నాలుకల ధోరణి వైసీపీదే
- లోక్ సభలో వ్యతిరేకించి రాజ్యసభలో ఓకే చెప్పిన వైసిపి ఎంపీలు
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు హాస్యాస్పదం
- టిడిపి చేపట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలతోనే మైనారిటీలకు మేలు
- 2025-2026 కు రూ.5434 కోట్ల బడ్జెట్ తో మైనారిటీల సంక్షేమానికి భారీ బడ్జెట్
- వైసిసి చేస్తున్న విమర్శలపై నిప్పులు చెరిగిన మంత్రి ఫరూక్
- మైనార్టీల సంక్షేమానికి అమలు చేస్తున్న విధానాలను వివరించిన మైనారిటీ మంత్రి
- అంశాల వారి ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు పేర్కొన్న మంత్రి ఫరూక్

3లో

## రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

(మొదటి పేజి తరువాయి)

తాజాగా... ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది. వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద చర్యలు చేపట్టింది. జప్తు చేయనున్న ఆస్తుల్లో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్ కూడా ఉంది. గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. అయితే, ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. యంగ్ ఇండియన్ సంస్థ ఏజేఎల్ ఆస్తులను ఉపయోగించి రూ.18 కోట్ల నకిలీ విరాళాలు, రూ.38 కోట్ల నకిలీ అద్దెలు, రూ.29 కోట్ల నకిలీ ప్రకటనల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించిందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ దాదాపు నిర్ధారణకు వచ్చింది. అందుకే పీఎంఎల్ఏ కింద ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

## 33 మందితో వైసీపీ రాజకీయ సలహా సంఘం...

(మొదటి పేజి తరువాయి)

వెల్లంపల్లి శ్రీనివాస్, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, అంజాద్ బాషా, ఆదిమూలపు సురేశ్, నారాయణస్వామి, అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ముద్రగడ పద్మనాభం, సాకే శైలజానాథ్, నందిగం సురేశ్ తదితరులకు ఈ కమిటీలో స్థానం కల్పించారు.
ఈ రాజకీయ సలహాల కమిటీకి పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి సభ్యుల జాబితాలతో కూడిన ప్రకటన విడుదలైంది. కొందరిని తప్పించి... దాదాపు వైసీపీలో కీలక నేతలందరికీ ఈ కమిటీలో స్థానం లభించింది. ఈ పీఏసీలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు.

## వనజీవి రామయ్య ఇక లేరు

(మొదటి పేజి తరువాయి)

శనివారం ఉదయం గుండెపోటుతో ఆయన నిద్రలోనే మృతిచెందారు. ఆయన స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి. దరిపల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు 1946 జూలై 1న రామయ్య జన్మించారు. ఐదేళ్ల వయసు నుంచే మొక్కలు నాటేవారు. ముత్తగూడెంలో ప్రాథమిక విద్య పూర్తిచేశారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో పశువుల కాపరిగా మారారు. 1967లో జానమ్మను పెళ్లి చేసుకున్నారు. రామయ్య దంపతులకు కుమారులు సైదులు, సత్యనారాయణ, కనకయ్య, కూతురు సైదమ్మ ఉన్నారు. సైదులు, సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందారు. రామయ్య కుటుంబానికి గతంలో ఏడెకరాల భూమి ఉండేది. మొక్కలు నాటేందుకు ఖర్చులకోసం మూడెకరాలను రామయ్య అమ్మారు. రహదారుల వెంట మొక్కలు నాటుతూ, రోడ్ల వెంట ఉన్న చెట్ల వద్ద కాయలు ఏరి వాటి నుంచి వచ్చిన గింజలను ఖాళీస్థలాలు, కొండలపై జల్లుతూ ఉండేవారు. ఎవరైనా మొక్కలు కావాలని ఆయన దగ్గరకు వెళితే ఉచితంగానే గింజలు, మొక్కలను అందించేవారు. పచ్చదనంపై విస్తృత ప్రచారం చేయడమే కాకుండా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం, 'వృక్షో రక్షతి రక్షితః' అంటూ నినాదాలు రాయడం చేసేవారు. ఇంట్లో గిన్నెలు, పాత్రలు, బీరువాలు, గోడలు ఎక్కడైనా ప్రకృతికి సంబంధించిన నినాదాలే రాసేవారు. తన కుమారుడు, కూతురు పెళ్లిళ్ల శుభలేఖపై కూడా మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించాలని నినాదాలను ముద్రించారు."వృక్షో రక్షతి రక్షితః" అనేది రామయ్య నమ్మిన నినాదం.. దాన్ని ఓ ఇనుప ప్లేట్‌పై రాసి మెడలో హారంగా వేసుకుని తిరిగేవారు. రామయ్య అద్భుతమైన శిల్పి కూడా. తన ఇంటి వద్ద గ్రానైట్ రాళ్లపై శిల్పాలను చెక్కేవారు. ఆ శిల్పాలపై కూడా వృక్షోరక్షతి రక్షితః అంటూ నినాదాలు చెక్కేవారు. 2000లో వనజీవి సేవలను గర్తించిన నాటి సీఎం చంద్రబాబు, ఆనాటి ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల.. రామయ్యకు బైక్ బహూకరించి, దాని పెట్రోలు ఖర్చులకు నెలకు రూ.1500 మంజూరు చేశారు. నాటి టీడీపీ ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలోనూ రామయ్య పాలుపంచుకున్నారు. కాగా, రామయ్య కృషిని గుర్తించిన మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతిలో రామయ్య జీవితాన్ని పాఠ్యాశంగా బోధిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘికశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశం పొందుపరిచింది. రామయ్య మొక్కలపై ఉన్న ప్రేమతో తన నలుగురు మనవరాళ్లకు కబంద పుష్పం, చందన పుష్పం, వనశ్రీ, హరితారణ్య అనే పేర్లు పెట్టి మొక్కలపై తనకున్న ప్రేమను చాటారు. అయితే కరెన్సీ నోట్లపై మొక్కల ఫొటోలను ముద్రించాలని, గ్రీన్ కరెన్సీ రావాలని రామయ్య కోరుకునేవారు. ప్రభుత్వాల పెద్దలను కలిసినప్పుడు వారికి ఈ విషయాలనే చెప్పేవారు. కాగా, రామయ్య ప్రధానమంత్రులు, పలువురు ముఖ్యమంత్రుల నుంచి ప్రశంసలు పొందారు. నాటి చంద్రబాబు నాయుడుతో పాటు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సత్కారాలు పొందారు. 2013 ఏప్రిల్ 8న బెంగుళూరుకి చెందిన అకాడమీ ఆఫ్ యూనవర్సల్ గ్లోబల్ పీస్ అనే సంస్థ వారు వనజీవి రామయ్యకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు, ఉమ్మడి ఏపీలో సీఎంలు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, నాటి గవర్నర్ సుశీల్‌కుమార్ షిండే చేతుల మీదుగా రామయ్య ప్రశంసలు, సన్మానాలు అందుకున్నారు. 2017లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అందుకున్నారు. 2018లో మంత్రి తుమ్మల స్వయంగా రామయ్య ఇంటిక వెళ్లి డబుల్‌బెడ్రూం ఇల్లు కట్టించి ఇచ్చారు.

## జమిలి ఎన్నికలతో సుస్థిర పాలన

### ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడంలేదు: వెంకయ్య

తిరుపతి, ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :'ఐదేళ్ల పాటు ఏదో ఒక ఎన్నికల గురించి వ్యూహాలు పన్నుకుంటూ, ఎన్నికల మూడ్‌లోనే ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది. ఒకసారి గెలిస్తే ఐదేళ్లు స్థిరంగా ఉండి, అభివృద్ధి చేస్తామన్న భరోసా కూడా రాజకీయ పార్టీలకు వస్తుంది. అప్పుడే గట్టి నిర్ణయాలు తీసుకోగలుగుతారు. జమిలి ఎన్నికలతోనే ఇది సాధ్యమవుతుంది' అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యానాయుడు అన్నారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రాముఖ్యత, సవాళ్లు, ప్రభావం వంటి అంశాలపై శనివారం ఉదయం తిరుపతిలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జమిలి ఎన్నికల గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఏకకాల ఎన్నికలు మనకు కొత్తేమీ కాదన్నారు. 1952, 1957, 1962, 1967 సంవత్సరాల్లో పార్లమెంటు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయని గుర్తుచేశారు. ప్రస్తుతం రాజకీయ కారణాల వల్లే కొన్ని పార్టీలు జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయన్నారు. సగటు భారతీయ ఓటరు తెలివి, వివేచనను తక్కువ అంచనా వేయవద్దని పార్టీలకు విజ్ఞప్తి చేశారు.
జమిలి ఎన్నికలతో సమయం మిగులుతుందని, ఖర్చు తగ్గుతుందని, మిగిలిన నిధులను సంక్షేమం, అభివృద్ధికి వినియోగించవచ్చని చెప్పారు. కాగా, పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని పూర్తిగా మార్చాలని వెంకయ్య కోరారు. ఏ పార్టీ తరఫున ఎన్నికయ్యారో ఆ పార్టీ నచ్చకపోతే పదవికి కూడా రాజీనామా చేసేలా చట్ట సవరణ చేయాలన్నారు. విద్య, వైద్య సౌకర్యాలు మినహా ఏది ఉచితంగా ఇస్తామని చెప్పినా, ఎవరు చెప్పినా అది అనుచితమేనని అన్నారు.ం

## రేపటి నుంచి భూ భారతి

హైదరాబాద్,ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :భూభారతి లోగో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంత గొప్ప టెక్నాలజీ అయినా ప్రజలకు కనిపించదని, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా లోగోను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూపరిపాలనలో భాగంగా ఈ నెల 14న 'భూభారతి చట్టం-2025'తో పాటు అమలు మార్గదర్శకాలను ప్రభుత్వం అమల్లోకి తేనుంది. ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కార ప్రక్రియను మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు. ఆ తర్వాత ఆరు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు. భూ సమస్యల పరిష్కారం, లావాదేవీల సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందుబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. శనివారం భూభారతి చట్టం-2025తోపాటు మార్గదర్శకాలపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు పది రకాల లోగోలు ప్రదర్శించగా.. సీఎం సున్నితంగా తిరస్కరించారు. ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా లోగోకు శనివారం రాత్రికల్లా తుదిరూపు కల్పించి ఆదివారం తనకు అందజేయాలన్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. భూభారతిని ప్రారంభించడమే కాకుండా ఆర్నెల్లపాటు నిశితంగా గమనించాలని, రోజువారీ సమీక్ష చే సి, సంస్కరిస్తేనే భూభారతి ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. విజ్ఞప్తులను ఆన్‌లైన్‌లో కాకుండా నేరుగా మండల కార్యాలయాల్లో స్వీకరించడం, వాటిని ఏ విధంగా పరిష్కరించాలనే అంశాన్ని ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు చేయాలని నిర్దేశించారు.

# అది రోడ్డు ప్రమాదమే

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై పోలీసుల స్పష్టీకరణ





రాజమహేంద్రవరం, ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి : పాస్టర్ ప్రవీణ్ మృతికి రోడ్డు ప్రమాదమే కారణమని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రమాద సమయంలో ఆయన వెళ్తున్న బుల్లెట్ హెడ్‌లైట్ పనిచేయలేదని, గంటకు 70 కిలోమీటర్ల వేగంతో పోతున్నారని అంచనా వేశామని తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలో హైవే పక్కన కంకరపైకి బండి వేగంగా వెళ్లడంతో స్కిడ్ అయి అర్ధ చంద్రాకారంలో రోడ్డు కిందకు జారి వర్షపు నీటి డ్రెయిన్‌లో పడిపోయారని ఫోరెన్సిక్ ల్యాబ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారని వెల్లడించారు. అక్కడున్న రాయి ప్రవీణ్ ముఖానికి బలంగా తగలడంతో గాయమైందని, కిందకు పడిపోయిన క్రమంలో ఆయనపై బుల్లెట్ పడిందని నివేదిక ఇచ్చారని తెలిపారు. ఏ వాహనం కూడా ఢీకొనలేదని వివరించారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో దర్యాప్తు వివరాలను వెల్లడించారు. గతనెల 24న ప్రవీణ్ హైదరాబాద్‌లో బయల్దేరినప్పటి నుంచి రాజమహేంద్రవరం సమీపంలో మృతి చెందిన ఘటన వరకు ముఖ్యమైన సీసీ ఫుటేజీలను ప్రదర్శించి వివరించారు.
'మార్చి 24 ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి ప్రవీణ్ (46) బయలుదేరారు. మార్గమధ్యంలో నాలుగుసార్లు మద్యం కొనుగోలు చేశారు. పెట్రోలు బంకులతో కలిపి ఆరు చోట్ల యూపీఐ ద్వారానే డబ్బులు చెల్లించారు. చిల్లకల్లులోని వెంకటసాయి ఫుడ్ ప్లాజా ఎదురుగా హైవేపై ఒకసారి, కీసర టోల్ గేటుకు 500 మీటర్ల దూరంలో మరోసారి, రామవరప్పాడు రింగ్‌రోడ్ వద్ద మూడోసారి కింద పడిపోయారు. ఈ మూడు ప్రమాదాల్లో ఆయనకు రాపిడి గాయాలయ్యాయి. బైక్ హెడ్‌లైట్ పగిలిపోయింది. రామవరప్పాడు రింగ్ వద్ద పడిపోయిన సమయంలో ఆటో డ్రైవరు చూసి పోలీసులకు చెప్పారు. పోలీసుల సూచనతో పక్కన పార్కులో సుమారు 2గంటలు విశ్రాంతి తీసుకున్నారు. పోలీసులకు తెలియకుండా మళ్లీ బుల్లెట్‌పై బయలుదేరారు. నయారా పెట్రోలు బంకు సమీపంలో రోడ్డు పక్కన ఏడు అడుగుల దిగువున ఉన్న ఎండిపోయిన వర్షపు నీటి డ్రెయిన్‌లో పడిపోయి మృతిచెందారు. ప్రమాదం 24న రాత్రి 11.42 గంటలకు జరిగింది. ప్రవీణ్ వాహనం వెంబడి వెళ్లిన వాహనాలను పరిశీలించాం. ఈ కేసులో సుమారు 100 మందిని విచారించాం. 400సీసీ ఫుటేజీలను పరిశీలించాం. దూరం నుంచి వస్తుండడం, హెడ్‌లైట్ లేకుండా కుడి వైపున సిగ్నల్ లైట్‌తో అజాగ్రత్తగా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగింది' అని ఐజీ వివరించారు.'ప్రవీణ్ బావ శామ్యూల్ వాలెస్ ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. కేసు తీవ్రత దృష్ట్యా అనుభవం గల అధికారులతో సిట్ వేసి 14 రోజుల్లో వేగంగా దర్యాప్తు చేశాం. ప్రవీణ్ కుటుంబ పరువును కాపాడాల్సిన బాధ్యత సమాజంపై కూడా ఉంది. అందువల్ల కొన్ని విషయాలు వెల్లడించలేం. వదంతులు వ్యాప్తిచేసిన 11 మందిపై కేసులు పెట్టి ఒకరిని అరెస్టు కూడా చేశాం. ఈ కేసు దర్యాప్తును ఇక్కడితో ముగిస్తున్నాం. అనుమానాలపై ఎవరి వద్దనైనా ఆధారాలు ఉంటే అందజేసి సహకరించాలని కోరాం. గురువారం వరకు గడువు ఇచ్చినా ఎవరూ ఇవ్వలేదు' అని ఐజీ తెలిపారు.
'ప్రవీణ్‌ను హత్య చేశారని, మృతదేహాన్ని తీసుకొచ్చి పడేశారని అనుమానాలు వ్యక్తం చేసిన వారెవరూ తగిన ఆధారాలు సమర్పించలేదు. ఆ కోణంలోనూ దర్యాప్తు చేశాం. దర్యాప్తుపై ప్రవీణ్ భార్య సహా కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేయలేదు. పోలీసులపై వారికి విశ్వాసం ఉంది. సామాజిక మాధ్యమాల ద్వారా ఎవరైనా ఊహాగానాలు, వదంతులు వ్యాప్తి చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు' అని ఐజీ హెచ్చరించారు.
'పాస్టర్ ప్రవీణ్ మార్గమధ్యంలో నాలుగుసార్లు ఆగి మొత్తం రూ.2,842 విలువ చేసే మద్యం కొనుగోలు చేశారు. 24న మధ్యాహ్నం 12.24 గంటలకు హైదరాబాద్ సిటీలోని సవేరా లిక్కర్ మార్ట్‌లో రూ.950 మద్యం కొన్నారు. మధ్యాహ్నం 3.02కు కోదాడలోని శ్రీఆదిత్య వైన్స్‌లో రూ.670, సాయంత్రం 4.56కు విజయవాడ దగ్గర రూ.872, రాత్రి 10.12 గంటలకు ఏలూరులోని నిపన్స్ టానిక్ వైన్స్‌లో రూ.350మద్యం కొన్నారు' అని తెలిపారు.
'రాజమహేంద్రవరం రూరల్‌లోని నామవరంలో బైబిల్ కాలేజీ నిర్మాణానికి ప్రవీణ్ 510 గజాల స్థలం కొనుగోలు చేశారు. నిర్మాణ పనుల నిమిత్తం లాలాచెరువులోని ఒక గదిని కూడా అద్దెకు తీసుకున్నారు. కాలేజీ నిర్మాణ అవసరాలకు బుల్లెట్‌ని రాజమహేంద్రవరంలో ఉంచడానికి ఆయన హైదరాబాద్ నుంచి దానిపై బయల్దేరారు' అని ఐజీ చెప్పారు.

# బిల్లులపై నిర్ణయానికి 3 నెలల గడువు

(మొదటి పేజి తరువాయి)

తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచిన 10 బిల్లులను సుప్రీంకోర్టు క్లియర్ చేసిన నాలుగు రోజుల తర్వాత ఈ తీర్పు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు ఉన్న అధికారాలను గుర్తు చేస్తూనే, బిల్లులను ఆమోదించకుండా నిరవధికంగా నిలిపి ఉంచడాన్ని కోర్టు తప్పుబట్టింది.
రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపితే, రాష్ట్రపతి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన గడువును అనుసరించాలని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆలస్యమైతే, అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రానికి తెలియజేయాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు రాష్ట్రాలు సహకరించాలని సూచించింది.గవర్నర్ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపినప్పుడు, రాష్ట్రపతి తిరస్కరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్‌కు బిల్లులను ఆమోదించే, నిలిపివేసే లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం ఉంది. అయితే, గవర్నర్ బిల్లులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచడం, సదుద్దేశంతో వ్యవహరించకపోవడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. బిల్లులను పునఃపరిశీలించిన తర్వాత తిరిగి పంపినప్పుడు, గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలని సూచించింది.రాష్ట్ర మంత్రి మండలి సలహా మేరకు గవర్నర్ పనిచేయాలని, ఒకసారి సభకు తిరిగి పంపిన బిల్లును రెండోసారి రాష్ట్రపతి పరిశీలనకు పంపకూడదని కోర్టు పేర్కొంది. గవర్నర్ బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి నిర్దిష్ట గడువు లేనప్పటికీ, ఆర్టికల్ 200 గవర్నర్‌కు బిల్లులను ఆమోదించకుండా, రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసే అధికారం ఇవ్వదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పు కాపీని అన్ని హైకోర్టులకు, రాష్ట్రాల గవర్నర్ల కార్యదర్శులకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.
మంత్రి మండలి సలహా మేరకు బిల్లును నిలిపివేసినా లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపినా, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. మంత్రి మండలి సలహాకు విరుద్ధంగా బిల్లును నిలిపివేస్తే, గరిష్టంగా మూడు నెలల్లో తిరిగి పంపాలని పేర్కొంది. పునఃపరిశీలన తర్వాత బిల్లును సమర్పిస్తే, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో ఆమోదం తెలపాలని కోర్టు ఆదేశించింది.
శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపడంలో జాప్యంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. 2020 నాటి ఒక బిల్లుతో సహా 12 బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# బాలికలదే పైచేయి

(మొదటి పేజి తరువాయి)

ద్వితీయ సంవత్సరంలో 80శాతం మంది బాలురు, బాలికలు 84శాతం, ప్రథమ సంవత్సరంలో బాలురు 66శాతం, బాలికలు 75శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గ్రూపుల వారీగానూ ఈసారి ఉత్తమ ఫలితాలే వచ్చాయి. జిల్లాల వారీగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణతతో కృష్ణాజిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. గుంటూరు (91%), ఎన్టీఆర్ (89%) జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక మొదటి సంవత్సరం ఫలితాల్లో కూడా తొలి మూడుస్థానాల్లో వరుసగా కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలే ఉండటం విశేషం. ఇక సెకండ్ ఇయర్‌లో 73శాతంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, ఫస్ట్ ఇయర్‌లో 54 శాతంతో చిత్తూరు జిల్లా అట్టడుగు స్థానాల్లో నిలిచాయి. ఇంటర్ ఒకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 62శాతం, సెకండ్ ఇయర్‌లో అత్యధికంగా 77శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తంగా అన్ని యాజమాన్యాల కాలేజీల్లోనూ గతేడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం భారీగా పెరిగింది.

### విద్యార్థులకు సీఎం అభినందనలు

ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గత దశాబ్ద కాలంలో ఉత్తీర్ణతలో అద్భుతమైన మెరుగుదల కనిపించడం ఆనందంగా ఉందన్నారు. తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, కేర్‌టేకర్ సిస్టమ్ వంటి గేమ్ ఛేంజింగ్ సంస్కరణలను విద్యారంగంలో తీసుకురావడం వల్లే విద్యార్థులు అద్భుతాలు ఫలితాలు సాధించారని చంద్రబాబు పేర్కొన్నారు.



### మే 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను మే 12 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు తెలిపింది. అలాగే అవే తేదీల్లో విద్యార్థులు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు కూడా హాజరుకావచ్చని పేర్కొంది. ఈ నెల 15 నుంచి 22లోగా సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి గడువుగా పేర్కొది. అలాగే ఈ నెల 13 నుంచి 22 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించింది.

### ప్రభుత్వ జూనియర్ కాలేజీల సత్తా

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు వచ్చాయి. గత దశాబ్దకాలంలో ఎన్నడూలేని విధంగా ఉత్తమ గణాంకాలు నమోదయ్యాయి. ఫస్టియర్ పరీక్షలకు 50,314 మంది హాజరవగా 23,799 మంది(47%) పాస్ అయ్యారు. అలాగే రెండో సంవత్సరంలో 39,783 మందికి గాను 27,276 మంది(69%) ఉత్తీర్ణులయ్యారు. 2014 నుంచి పరిశీలిస్తే ప్రభుత్వ కాలేజీలకు ఇవే అత్యుత్తమ గణాంకాలు. 2024లో ఫస్టియర్‌లో కేవలం 38శాతం మంది, సెకండియర్‌లో 58శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదం చేశాయి. ఈ ఏడాది నుంచి ఇంటర్ బోర్డు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేస్తోంది. మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించింది. 217 కాలేజీలకు ప్రిన్సిపాళ్లను నియమించింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ఆధారంగా ఏ,బీ,సీ కేటగిరీలుగా వర్గీకరించి వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ఈ చర్యలతో ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయి. ఈ విభాగంలో రెండో సంవత్సరంలో పార్వతీపురం మన్యం (81%), గుంటూరు(76%), అన్నమయ్య (76%)తో టాప్‌లో ఉండగా... విశాఖపట్నం(55%), అనకాపల్లి (61%), బాపట్ల(63%) అట్టడుగున ఉన్నాయి.



# వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉంటుంది

- వైసిపి చేస్తున్న విమర్శలపై నిప్పులు చెరిగిన మంత్రి ఫరూక్
- మైనార్టీల సంక్షేమానికి అమలు చేస్తున్న విధానాలను వివరించిన మైనారిటీ మంత్రి
- అంశాల వారి ప్రశ్నలకు సవివరంగా సమాధానాలు పేర్కొన్న మంత్రి ఫరూక్

- చంద్రబాబు సూచనతోనే వక్ఫ్ బిల్లు జేపిసికి
- టిడిపి సూచించిన సవరణలకు ఆమోదం మా విజయమే
- రెండు నాలుకల ధోరణి వైసీపీదే
- లోక్ సభలో వ్యతిరేకించి రాజ్యసభలో ఓకే చెప్పిన వైసిపి ఎంపీలు
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు హాస్యాస్పదం
- టిడిపి చేపట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలతోనే మైనారిటీలకు మేలు
- 2025-2026 కు రూ.5434 కోట్ల బడ్జెట్ తో మైనారిటీల సంక్షేమానికి భారీ బడ్జెట్

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 12:**

**రెండు నాలుకల ధోరణి తెలుగుదేశం పార్టీ రక్తంలోనే లేదని, టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుండి, నేటి దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం కోసం స్పష్టమైన విధానాలను తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయడం జరుగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.వక్ఫ్ సవరణ చట్టం ఆమోదం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతోనే బిల్లు ను కేంద్ర ప్రభుత్వం జేపిసి కి పంపడం జరిగిందని, టిడిపి సూచించిన సవరణలలో నాలుగింటిని ఆమోదించడం, ముస్లిం మైనార్టీల పక్షాన టిడిపి స్పష్టమైన పోరాట నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రెండు నాలుకల ధోరణితో వక్ఫ్ బిల్లుకు లోక్ సభలో వ్యతిరేకించి, రాజ్యసభలో మద్దతుగా ఓటేసిన వైసిపి, ఆ పార్టీ నాయకులు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తుండడం హాస్యాస్పదంగా ఉందని ఫరూక్ ఎద్దేవా చేశారు.వక్ఫ్ బిల్లు విషయంలో తెలుగుదేశం పార్టీ అనుసరించిన విధానాలు, రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు సారథ్యంలో ఇస్తున్న అత్యంత ప్రాధాన్యత, దేశంలోనే మైనార్టీల సంక్షేమానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందడానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పష్టమైన విధానాలను మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విశదీకరించారు. అంశాల వారీగా పలు ప్రశ్నలకు స్పష్టత తో కూడిన సమాధానాలను మంత్రి వెల్లడిస్తూ, టిడిపి పై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.**

**.ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సవరణలు చేసింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కూడా కొన్ని అభ్యంతరాలు లేవదీసిందంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి ?**

**మంత్రి జవాబు :** ఈ సవరణలలో కొన్ని అవసరమైనవి ఉన్నాయి కొన్ని అనవసరమైనవి, కొన్ని మార్చ వలసినవి ఉన్నాయి. అందువల్లనే మా తెలుగుదేశం పార్టీ కొన్ని అభ్యంతరాలను లేవదీసి, వక్ఫ్ అమెండ్ మెంట్ బిల్లును జేపీసి కి రెఫర్ చేయవలసిందిగా కోరింది. మా పార్టీ కోరిక మేరకు బిల్లును జేపీసి కి రెఫర్ చేయడం జరిగింది. లేకపోతే ఆనాడే అన్ని సవరణలతో బిల్లు చట్టం అయిపోయి ఉండేది.

**.జేపిసి ముందు మీ అభిప్రాయాలు వ్యక్తం చేశారా?**

**మంత్రి జవాబు :** ప్రజా ప్రతినిధులు, అధికారులు, న్యాయవాదులు, ఇస్లామిక్ స్కాలర్లు, మేధావులు తో కూడిన బృందాన్ని హైదరాబాదులో జరిగిన జేపీసి సమావేశానికి మా ప్రభుత్వం పంపడం జరిగింది. మా బృందం వారి వాదనలను ధీటుగా జేపీసి కి విన్నవించడం జరిగింది.

**ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వారితో మరియు వివిధ జమాత్ ల పెద్దల తో కూడా ఈ సవరణలపై మీ ప్రభుత్వం చర్చించినట్లుగా తెలిసింది. ఇది వాస్తవమేనా ?**

**మంత్రి జవాబు :** అవును వాస్తవమే. ఆల్ ఇండియా పర్సనల్ లో బోర్డు వారు వివిధ జమాత్ ల పెద్దలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, మైనార్టీ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి వక్ఫ్ బిల్లు పై వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించా ల్సిందిగా కోరగా నేను ముఖ్యమంత్రి ని వారి విజ్ఞప్తి గురించి తెలపగా వెంటనే అంగీకరించి వారితో సమావేశమై వారి అభిప్రాయాలను చంద్రబాబు తెలుసుకోవడం కూడా జరిగింది.

**జేపీసి వారు మీ పార్టీ అభిప్రాయాలను, అభ్యంతరాలలో కొన్నింటికి అంగీకరించి సవరణలను సవరించినట్లుగా తెలిసింది. వాటిని వివరిస్తారా ?**

**మంత్రి జవాబు :** కూటమి ప్రభుత్వం తరపున సవరణలు సూచించాము. సవరణలకు ఆమోదం పడింది. “వక్ఫ్ బై యూజర్” అనే ప్రొవిజన్ ను, వెనుకటి కాలానికి కూడా వర్తించే విధంగా **(Retrospectively)** పూర్తిగా తొలగించాలని సిఫారసు చేసింది. దీనికి మేము అభ్యంతరం తెలిపాము. వక్ఫ్ బై యూజర్ అనగా మతపరమైన, లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం ఒక ఆస్తిని దీర్ఘకాలంనుండి ఉపయోగిస్తున్నప్పుడు, అధికార పత్రాలు లేకున్నా ఆ ఆస్థిని వక్ఫ్ గా గుర్తించడం. (ఉదాహరణకు చాలా కాలం నుండి మసీదులు, ఈద్గాలు, దర్గాలు, ముసాఫిర్ ఖానాలు, ఖబరస్తాన్ లు, పీర్ల చావిడీలు, గ్రామనత్తంలోగాని, ఇతర ప్రభుత్వ భూములలో గాని, దేవాలయాలు, కోనేర్లు, చర్చిలు, శ్మశాన వాటికలతోపాటు ఉండడం మీరు చూసే ఉంటారు. అక్కడున్న ప్రజల మతపరమైన అవసరాలు తీర్చడం కోసం పాలకులు ఇవన్నీ ఏర్పాటు చేసేవారు లేక ఏర్పాటుకు వీలు కల్పించేవారు. ఇప్పుడు కూడా ప్రభుత్వాలు ఈ పనులు చేస్తున్నాయి). ఈ విధంగా వినియోగంలో ఉన్న వాటికి “వక్ఫ్ బై యూజర్” అనే ప్రొవిజన్ ను తొలగించినట్లయితే విపరీతమైన సమస్యలు, వ్యతిరేకతలు, నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఈ సవరణలను ఉపసంహరించుకోవాలని మా పార్టీ కోరగా, జేపీసి మరియు కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకొని ఇదివరకే ఉన్న ఇటువంటి ఆస్థులు ఈ వక్ఫ్ సవరణల చట్టం 2025 అమలులోకి వచ్చేనాటికి రిజిష్టరైనచో, వివాదంలో లేని ఇటువంటి ఆస్థులన్నీ వక్ఫ్ ఆస్థిగానే ఉంటాయని సవరించడం జరిగింది. దీనివలన పెద్ద విపత్తు తొలగిపోయినది. ఇది మా పార్టీ మరియు ప్రభుత్వం సాధించిన ఘన విజయం. వక్ఫ్ భూముల సర్వే ఇప్పటిదాకా వక్ఫ్ సర్వే కమిషనర్ నిర్వహించేవారు. ఇప్పుడు ఈ బాధ్యతలను సర్వే కమిషనర్ కు బదులుగా కలెక్టర్లు రెవెన్యూ చట్టాలను అనుసరించి నిర్వహించాలని సవరించడం జరిగింది. అయితే ఫలానా ఆస్థి వక్ఫ్ లేక ప్రభుత్వ భూమియా అనే సందిగ్ధత కలిగినప్పుడు రెవెన్యూ శాఖకు చెందిన కలెక్టర్ పై పక్షపాత ఆరోపణలు తలెత్తే అవకాశం ఉన్నందున, ఇటువంటి కేసులను కలెక్టర్ కంటే ఉన్నత హెూదా గల డిజిగ్నేటెడ్ అధికారికి అప్పగిస్తే బాగుంటుందని మా పార్టీ సూచించగా, మా ఈ సూచనను జేపీసి మరియు కేంద్రం కూడా పరిగణలోకి తీసుకొని ఆ విధంగా మార్పు చేసింది. ఈ విధంగా నిష్పాక్షిక నిర్ధారణ జరిగేలా మా పార్టీ కృషి చేసింది. ఇప్పటివరకు రిజిస్టరైన భూములన్నింటి వివరాలను ఈ కొత్త సవరణల చట్టం అమలులోకి వచ్చిన తరువాతి 6 నెలల లోపల సెంట్రల్ ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలనే కొత్త నిబంధనను బిల్లు తీసుకొని వచ్చింది. అయితే ఇంత తక్కువ సమయంలో కొన్ని కారణాలవల్ల నమోదు చేయడం వీలు కాకపోవచ్చని, సమయాన్ని పెంచాల్సిందిగా మా పార్టీ చేసిన సిఫారసు మేరకు జేపీసీ, మరియు కేంద్రం సానుకూలంగా స్పందించి తగిన కారణముంటే మరో 6 నెలలు వరకు గడువు పొడిగించడానికి వీలు కల్పించింది. వక్ఫ్ ట్రిబ్యునల్ సభ్యుల సంఖ్య ప్రస్తుతం 3 అయితే, మూడవ సభ్యుడిగా ఉండాల్సిన ముస్లిం లా మరియు జురిస్ప్రుడెన్స్ పై మంచి అవగాహన ఉన్న వ్యక్తిని తొలగిస్తూ ఇద్దరు సభ్యులు చాలు అని బిల్లులో సవరణ ప్రతిపాదించారు. అయితే ఇది మతపరమైన అంశాలకు చెందినదని అందువల్ల ఈ 3 వ సభ్యుడి అవసరం ఎంతైనా ఉందని మా పార్టీ నొక్కి వక్కాణించడంతో జేపీసీ, మరియు కేంద్ర ప్రభుత్వం దీనికి సమ్మతించి సభ్యుల సంఖ్య 3 ను యధా తధంగా ఉంచింది. ప్రతిసాధిత సవరణల పై మా పార్టీ లేవనెత్తిన అభ్యంతరాల వల్లే వక్ఫ్ సంరక్షణకు అనుకూలంగా పై మార్పులు కొత్త చట్టంలో పొందుపరచబడ్డాయని, దానివల్ల నష్ట నివారణ జరిగి ఎంతో మేలు కలిగిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

**సవరణలలో కొన్ని అనవసరమైనవని అన్నారు. ఏమిటవి ?**

**మంత్రి జవాబు :** కొన్ని ఉన్నాయి. ప్రధానమైనది ఏమిటంటే సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ లో కానీ, వక్ఫ్ బోర్డుల్లో కానీ, అధికారులను మినహాయించి, మిగతా సభ్యులలో కనీసం ఇద్దరు నాన్ - ముస్లిం సభ్యులు ఉండాలన్న నిబంధన. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు మా పార్టీ పాలసీ అయిన “ఒక మతానికి సంబంధించిన మతపర విషయాలలో మరో మతం వారి జోక్యం తగదు” అనే పాలసీకి విరుద్ధం. దీనిపైన మేం చేసిన అభ్యంతరాలను ఎందుకో పరిగణలోకి తీసుకోలేదు. బహుశా ఇతర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అభ్యంతరాలు లేకపోవచ్చు. ఏది ఏమైనా వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉండేటట్లు మా ముఖ్యమంత్రి గారు చూస్తారనే పూర్తి విశ్వాసం నాకుంది.

**సవరణలలో కొన్ని మంచివి ఉన్నాయని అన్నారు ఏమిటవి ?**

**మంత్రి జవాబు :**.వక్ఫ్ వివరాలనన్నింటిని కొత్త చట్టం అమలులోని వచ్చిన తరువాతి 6 నెలల లోపల ఖచ్చితంగా, సమగ్రంగా సెంట్రల్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని గడువు విధించారు. (సరైన కారణముంటే మరికొంత గడువు దొరుకుతుందనుకోండి). దీనివలన పారదర్శకత, ప్రజా సమాచారం మరియు జవాబుదారీతనం పెరిగి వక్ఫ్ ఆస్థుల నిర్వహణలో విశ్వాసం పెరుగుతుంది.ఆగాఖాన్ వక్ఫ్, బోహ్రా వక్ఫ్ లు ఉన్న రాష్ట్రాలలో వారికోసం ప్రత్యేక వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయడానికి లేక వక్ఫ్ బోర్డులో వారికీ ప్రాతినిధ్యం కల్పించడానికి ఈ సవరణలు దోహదం చేస్తాయి. వక్ఫ్ బోర్డులో ఉండాల్సిన ముస్లిం సభ్యులలో కనీసం ఒక ముస్లిం వెనుక బడిన వర్గాలకు చెందిన వాడై ఉండాలనే స్పష్టమైన నిబంధన బాగుంది. పాత చట్టంలో కూడా వెనుక బడిన వర్గాలకు చెందిన ముస్లింని తీసుకోవడానికి అవకాశం ఉన్నా, స్పష్టంగా పేర్కొనబడలేదు.

**వక్ఫ్ బోర్డుల్లో కనీసం ఇద్దరు మహిళా సభ్యులుండాలని నిబంధన ఉన్నందువల్ల మహిళలకు ప్రాతినిధ్యం కలిగి మహిళా సంక్షేమానికి దోహదపడుతుందని అంటున్నారు. ఇది సమంజసమే కదా!**

**మంత్రి జవాబు :** ఇది కొత్తదేమీ కాదు. ఈ అంశం చట్టంలో ఇదివరకే ఉంది. ప్రస్తుత మన రాష్ట్ర వక్ఫ్ బోర్డు లో కూడా ఇద్దరు మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఉండడం మంచిదే.

**ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో మీ పార్టీ, మీ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాల వల్ల వక్ఫ్ ఆస్థులకు ఎక్కువగా నష్టం జరగకుండా నివారించగలిగారు. ఇది గాక మైనార్టీల సంక్షేమానికి మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?**

**మంత్రి జవాబు :** టీడీపీ ఆవిర్భావం నుండి మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. 1985 లో స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థాపించాం. 1996 లో మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనరేట్ ని ఏర్పాటు చేశాం. అదే సంవత్సరం ఉర్దూను రెండో అధికార భాష గా చేశాం. 1999 లో వక్ఫ్ సర్వే కమిషనరేట్ ఏర్పాటు చేశాం. హజ్ కమిటీ ఆక్ట్ 2002 ననుసరించి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర హజ్ కమిటీని ఏర్పాటు చేశాం. అన్ని సదుపాయాలతో దేశంలోనే తలమానికంగా నిలిచిన హజ్ హౌస్ ని హైదరాబాదులో నిర్మించాం. కడపలో కూడా హజ్ హౌస్ నిర్మించాం. ఆంధ్ర ప్రదేశ్ నూర్ బాష/దూదేకుల కో ఆపరేటివ్ ఫెడరేషన్ ని త్వరలో 100 కోట్ల కార్పస్ ఫండ్ తో కార్పొరేషన్ గా మార్చే ప్రక్రియ తుది దశలో ఉంది. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి మైనారిటీల కోసం రూ. 5434.43 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించాం. మా పార్టీ, మా నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మతసామరస్యానికి, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి మైనారిటీలు ఎటువంటి శాంతి భద్రతల సమస్య లేకుండా సుఖ శాంతులతో జీవించడానికి మార్గం సుగమం చేసారు.

**రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం మీ కార్యచరణ ఏమిటి..?**

**మంత్రి జవాబు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి నేటి వరకు రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే. ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలతో కూడిన కార్యాచరణ అమలు చేయడంతోనే ఇది సాధ్యమైంది.వక్ఫ్ రాబడి పెంచడం కోసం, వక్ఫ్ భూములను రక్షించడం కోసం వక్ఫ్ భూములను లీజుకివ్వడమేకాకుండా ఎన్నో షాపింగ్ కాంప్లెక్స్లు, ముసాఫిర?నాలు/ శాదిఖానాలు నియోజక వర్గ స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో, ప్రధాన పంచాయతీల స్థాయిలో కూడా వేల కోట్లు వెచ్చించి నిర్మించాం.కర్నూలు,కడప, అనంతపురం, హిందూపురం, నరసరావు పేట , అమలాపురం, కావలి, జగ్గయ్యపేట, గుంటూరు, మదనపల్లిలో భారీ షాపింగ్ కాంప్లెక్స్ మీరు చూడవచ్చు. అలాగే 16 కోట్ల రూపాయలతో మూసఫిరా?న విజయవాడ లో నిర్మించాం. పైగా లెక్కలేనన్ని మసీదులు నిర్మించాం. ఎన్నో ఈద్గాలు, దర్గాలు, ఖబరస్తాన్లు, అభివృద్ధిపరిచాం. అవసరమైన చోట వాటికి ప్రభుత్వభూములు కేటాయించాము. వక్ఫ్ 2వ సర్వే చేపట్టి మొదటి సర్వే తరువాత ఆవిర్భవించిన కొత్త వక్ఫ్ ఇన్స్టిట్యూషన్స్, ఆస్తులను చట్టం మేరకు వక్ఫ్ గా ప్రకటించి అదనంగా 1696.03 ఎకరాల వక్ఫ్ ఆస్తులను పెంపొందించడం జరిగింది. వక్ఫ్ బోర్డుకు గ్రాంట్ల రూపంలో వేల కోట్లు ఇచ్చాం. ఈ విధంగా వక్ఫ్ ను అభివృద్ధిపరచడమే కాదు పెంపొందించడం కూడా జరిగింది. పేద మైనారిటీల ఆర్థిక స్వావలంబనకోసం వేలాది కోట్ల సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేశాం. నైపుణ్యాభివృద్ధి శిక్షణలు వేలకొద్దీ నిర్వహించాం. మైనారిటీల విద్యాభివృద్ధికి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేశాం. స్కాలర్షిపులు ఇస్తున్నాం, ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తున్నాం . విదేశీ విద్యా పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులు విదేశాల్లో డిగ్రీ/పీజీ కోర్సులు చదివేందుకు అవకాశం కల్పించాం.ఐఏఎస్, ఐపీఎస్ లాంటి పోస్టుల కోసం నిర్వహించే ప్రఖ్యాత సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ కి పోటీ పడేందుకు వేలాదిమంది పేద అభ్యర్థులకు బెస్ట్ కోచింగ్ ఇన్స్టిట్యూషన్లలో శిక్షణ ఇప్పించాం. వేలాది ముస్లిమ్ అవివాహిత యువతుల వివాహాలకు దుల్హన్ పథకం కింద ఆర్థిక సహాయం చేశాం. ఆదాయం లేని మసీదుల ఇమాం, మౌజన్లకు నెలవారీ గౌరవవేతనాలిచ్చే పథకాన్ని కూడా మేమే ప్రవేశ పెట్టాం. అర్హులైన ఇమామ్లను ఖాజీలుగా కూడా నియమిస్తున్నాం. అదేవిధంగా క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి పాటుపడినాం. గుంటూరులో క్రిస్టియన్ భవనం కోసం 16 కోట్లు మంజూరు చేసి 10 కోట్లు విడుదల చేశాం. గత మా ప్రభుత్వ పథకాలన్నీ పునః ప్రారంభిస్తాం. ఎన్ టి ఆర్, చంద్రబాబు నాయుడు ల నేతృత్వంలో మైనారిటీలకోసం రాష్ట్రంలో చేసినంత అభివృద్ధి ఈ దేశంలో వేరే ఏ నాయకుడు చేయలేదని నేను ఘంటాపథంగా చెబుతున్నాను.

**కూటమి ప్రభుత్వం పై వైసీపీ చేస్తున్న విమర్శలు మాటేమిటి..?**

**మంత్రి జవాబు:** గత ఐదేండ్లలో ఐదు పైసలు కూడా మైనారిటీల అభివృద్ధికి విదల్చని వైసీపీ ప్రభుత్వం అసత్యపు మాటలతో మా మీద అక్కసు వెళ్లగక్కడం విడ్డూరంగా ఉంది. మేమేమి చేసామో ప్రజలకు బాగా తెలుసు. వైసీపీ అరాచక పాలనపై రాష్ట్ర ప్రజలంతా విరక్తితో గత ఏడాదిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి ప్రజలంతా పట్టం కట్టారు. అధికారంలోకొచ్చిన నాటినుండి రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలంతా అభినందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక, కళ్ళున్న కబోదిలా వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయి. వైసీపీ రక్తంలోనే రెండు నాలుకల ధోరణి ఉంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో చేసిన అరాచకం ఇంకా చాలదన్నట్లు, మళ్లీ అధికారంలోకి వస్తామని వైసిపి పగటి కలల ప్రగల్భాలు చూసి జనం కూడా నవ్వుకుంటున్నారు.వక్ఫ్ ఆస్తులు ముమ్మాటికీ ముస్లింల చేతుల్లోనే ఉంటాయి. ముస్లిం సమాజం ఈ విషయంలో ఎలాంటి అపోహలకు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.ఏ నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారో.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

# కామ్రేడ్ జార్జిరెడ్డి 53 వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి.

## -పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరుగు సభలను ,సదస్సులను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యుజిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్ పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక నంద్యాల పట్టణంలోనిపి.డి.ఎస్.యు కార్యాలయం నందు జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ జార్జిరెడ్డి కేరళలో జన్మించారని తెలిపారు. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తన ఉన్నత విద్య వరకు విద్యను అభ్యసించారని అన్నారు. 1967 సంవత్సరం నాటికి ఉస్మానియా యూనివర్సిటీలో కామ్రేడ్ జార్జిరెడ్డి చేరేటప్పటికి యూనివర్సిటీలో మహిళలపై ర్యాగింగ్లు, వెనుకబడినటువంటి వర్గాల విద్యార్థులపై దాడులు జరిగేటువంటివి ,వాటిని ఎదిరించి పోరాడాటంలో జార్జిరెడ్డి ముందు వరసలో నిలుచున్నాడని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో జరిగే అన్యాయాలపై, అక్రమాలపై సమర శంఖం పూరించి, విద్యార్థులను జార్జి రెడ్డి చైతన్యవంతం చేశారన్నారు. మతోన్మాద శక్తుల గుండెల్లో రైలును పరిగెత్తించాడని ఆయన సేవలను కొనియాడారు. కామ్రేడ్ జార్జిరెడ్డి నక్సల్బరీ, శ్రీకాకుళం సాయుత పోరాటాలతో ప్రభావితుడై శాస్త్రీయ దృష్టిని అలవర్చుకున్నాడని అన్నారు. భారతదేశ పీడిత ప్రజలకు నూతన ప్రజాస్వామిక విప్లవం అక్కడే శరణమని విశ్వసించాడని అన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి ఎదుగుదలను ఓర్వలేక కొందరు మతోన్మాద శక్తులు 1972 ఏప్రిల్ 14న పథకం ప్రకారం కత్తులతో పొడిచి హత్య చేశారని అన్నారు. ఆయన మరిన్నించినప్పటికీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నేటి వరకు దేశంలో విద్యారంగ సమస్యలపై పోరాడుతూ విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడిందని అన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి సభలను ఏప్రిల్ 14 నుండి 20 వరకు దేశవ్యాప్తంగా సభలు సదస్సులు జరపాలని పి.డి.ఎస్.యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా నేడు పోస్టర్ల ఆవిష్కరణ జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పి.డి.ఎస్.యు పట్టణ నాయకులు అర్షద్, ఇర్ఫాన్, రాహుల్, నాసిర్,రవి,కిరణ్ పాల్గొన్నారు.

# నంద్యాల మీదుగా విశాఖ నుంచి కర్నూలుకు వారాంతపు సమ్మర్ స్పెషల్ రైల్లు.

## -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:** నంద్యాల పార్లమెంటు మీదుగా విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ వరకు వారంతపు సమ్మర్ స్పెషల్ ట్రైన్స్ ఏప్రిల్, మే నెలలో మొత్తం 7 ట్రిప్పులు నడువనున్నాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.శనివారం ఓ ప్రకటనలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరిస్తూ నంద్యాల జిల్లా లోని డోన్, నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా ఏప్రిల్, మే నెలలో వారంతపు స్పెషల్ సమ్మర్ రైలు నెంబరు 08545 విశాఖపట్నం నుంచి కర్నూలు వరకు నంద్యాల మీదుగా స్పెషల్ రైలు ఏప్రిల్ నెలలో 15వ తేదీ నుండి మే 27 వ తేదీ వరకు నడువునున్నాయని, ప్రతి మంగళవారం రాత్రి 7 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి నంద్యాలకు ఉదయం 6:25 గంటలకు చేరుకొని కర్నూలుకు ఉదయం 9:35 గంటలకు చేరుతాయని, రైలు మరుసటి రోజు 16 ఏప్రిల్ నుండి 28 మే నెల వరకు సమ్మర్ స్పెషల్ రైలు తిరుగు ప్రయాణంలో రైలు నెంబర్ 08546 కర్నూలు నుండి విశాఖపట్నంకు ప్రతి బుధవారం బయలుదేరి కర్నూలు నుండి విశాఖపట్నం కి సాయంత్రం 4:10 గంటలకు బయలుదేరి నంద్యాలకు సాయంత్రం 6:55 గంటలకు చేరి మళ్ళీ రాత్రి 7:00 కు విశాఖపట్నంకు బయలుదేరునని, ఈ రైలు ట్రెయిన్ ఆన్ డిమాండ్ గా పరిగణించి రైల్వే అధికారులు ఈ రూట్లో ప్రయాణికుల కోసం ఈ ఏప్రిల్, మే నెలలో మొత్తం 7 ట్రిప్పులు నడుపుతారని ఈ సౌకర్యం కలిపించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ వాసులు ఈ సమ్మర్ స్పెషల్ రైలుని ఉపయోగింగించాలని ఆమె కోరారు.

# ఇంటర్ ఫలితాలలో నలంద విజయభేరి.



**ఆంధ్రప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:**నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాల యందు నంద్యాల జిల్లా నంద్యాల పట్టణం నందలి ఎన్జీవో ఎస్ కాలనీ ఎందు గల విజయవాడ నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయి మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు . ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ని నలంద కళాశాల యాజమాన్యం మరియు మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ ఎంపీసీ విభాగం నందు ఏ. సాయి వర్షిని 989/1000 , జూనియర్ ఎంపీసీ విభాగం నందు కె.నాగ సునీత 465/470 మార్కులతో జిల్లాల ప్రథమ స్థానం సాధించారు. అంతేకాక సీనియర్ బైపిసి సానియా బేగం 974/1000 , జూనియర్ బైపిసి షారున్ 427/440 , సీనియర్ సిఈసి సానియా 919 , జూనియర్ సీఈసీ కె. పునీత్ 465/500 మార్కులు సాధించి నలంద కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు .. ఇందుకు కృషి చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపకులు బృందానికి కళాశాల డైరెక్టర్స్ రామసుబ్బయ్య , మహేశ్వర్ రెడ్డి, రామ మోహన్ రెడ్డి, భీమ లింగేశ్వర్ రెడ్డి లు అభినందనలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు.

## -నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఏప్రిల్ 12: నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపకల్పన.జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో మరియు యువతతో సమావేశం నిర్వహిస్తున్న నంద్యాల పోలీసులు.అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు మరియు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తున్న పోలీసులు.గ్రామాల్లో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది.

మద్యం, గంజాయి ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని సూచన.ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా. చెడునడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్నవారికి పోలీస్ అధికారుల కౌన్సిలింగ్ నిర్వహణ. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారుల హెచ్చరిక.

# పోగొట్టుకున్న బంగారు ఉంగరం భక్తుడికి అప్పగింత.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 12:**మహానంది పుణ్యక్షేత్రానికి స్వామి అమ్మవార్ల దర్శనార్థమై వచ్చి కోనేరులో స్థానం ఆచరిస్తుండగా పడిపోయిన బంగారం ఉంగరాన్ని దేవస్థానం అధికారులు అందజేశారు. శనివారం ప్రకాశం జిల్లా గిద్దలూరు పొందిన కె. జగన్మోహన్ రెడ్డి స్నానం ఆచరిస్తుండగా బంగారు ఉంగరం పడిపోయింది. వెంటనే భక్తుడు అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాగా, గిరిజనులతో వెతికించి, పోగొట్టుకున్న బంగారం ఉంగరాన్ని ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుడికి అందజేశారు.దీంతో ఆ భక్తుడు ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల** ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి : ఈ నెల 14 తేదీ రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవు దినమైన సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రమాణ స్వీకారం

## మహోత్సవానికి హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:** నంద్యాల జిల్లాకు చెందిన ఆర్యవైశ్య కుల పెద్దల సమక్షంలో స్థానిక పొట్టిశ్రీరాములు వీధి లోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో వైభవంగా నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవ. ఎలక్షన్ ఆఫీసర్ ఉమ్మడిజిల్లాల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వీరబొమ్మ నాగ సత్యనారాయణ నూతన అధ్యక్షుడిగా బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్త చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు, అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు కండె శ్యాంసుందర్ లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వాడి భాస్కర్,నంద్యాల జిల్లా వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బొగ్గరపు ధనుంజయ,జిల్లా మాజీ అధ్యక్షులు భవనాశి మహేష్ మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ శేఖర్, బాలాజీ కాంప్లెక్స్ సొసైటీ అధ్యక్షుడు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి రామ శేషు, కోశాధికారి మధు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చలం బాబు, ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు మధు బాబు,నెరవాటి సత్యనారాయణ, ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుడు శీనయ్య,, కండె ఆనంద్ ,బనగానపల్లె,ఆత్మకూరు, నందికొట్కూరు, సిరివెళ్ళ, వెలుగోడు, బేతంచర్ల ,కొలనుభారతి, ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు ,ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గుప్త మంచి సేవా భావం కలవాడు అని అందరికీ ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చెయ్యాలని ఆయనకు ఎటువంటి సహాయ సహకారాలు అయిన నేను అందిస్తానని,పేద ఆర్యవైశ్యులకు వ్యాపారానికి రుణ సదుపాయం కార్పొరేషన్ ద్వారా అందేట్లు చూస్తానని, జిల్లా కార్యాలయానికి స్థలం ఇచ్చేదానికి కూడా ప్రయత్నం చేస్తానని తెలిపారు. నూతన అధ్యక్షుడు బింగుమళ్ల శ్యా%శీ% సుందర్ గుప్త మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం ప్రధాన అంశం గా తీసుకుంటానని,వ్యాపారస్తులకు అధికారులతో సమస్య వస్తె మంత్రి గారి సహకారంతో వాటిని పరిష్కరిస్తానని, చిన్న పెద్ద తేడా లేకుండా ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని తెలిపారు. పేద ఆర్యవైశ్యుల కోసం ప్రభుత్వం తరుపున ఇచ్చే స్థలాలు కానీ, లేదంటే టిడ్కో గృహాలలో కానీ మాకు ప్రత్యేక విభాగం కేటాయించాలని మంత్రి గారిని కోరారు. అతిథులందరూ వారి వారి సందేశాలను ప్రసంగించారు.

# రావూస్ కళాశాల విద్యార్థులను అభినందించి మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:** నేడు వెలువడిన జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన రావూస్ విద్యార్థులను మైనారిటి మరియు న్యాయశాఖ మంత్రి ఎన్.ఎమ్.డి ఫరూక్ అభినందించారు. బైపిసి గ్రూపు నందు రాష్ట్రస్థాయి మార్కులు 1000 కి 991 మార్కులు సాధించిన ఆకుల మంజులత ను, ఎంపిసి విభాగములో సి. రవితేజ 1000 కి 989, బి. నాగశేషు కుమార్ 1000 కి 987 మార్కులు మరియు జూనియర్ ఎంపిసి విభగాములో 470 కి 464 మార్కులు సాధించిన ఐ. సుల్తానాను, బైపిసి విభాగములో జెవి మనోహర్ 440 కి 436 మార్కులు అలాగే సిఇసి విభాగము నందు కె. ఇందర్ 500 కి గాను 482 మార్కులు, ఎంఇసి విభాగములో 500 మార్కులను గాను 478 మార్కులు సాదించిన జె. తులసినాథ్ను అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయిలో నంద్యాల జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయడానికి కృషి చేసిన కళాశాల చైర్మెన్ ఎ.యం.వి. అప్పారావు ని డైరెక్టర్ ఎ. మోనిచంద్ర ని మంత్రి ఫరూక్ అభినందించారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 12:** ఏప్రిల్ 12 గొప్ప సివిల్ ఇంజనీర్‌గా, పాలనాదక్షుడిగా పేరొందిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.శ్రీ విశ్వేశ్వరయ్య గారు 1860 సెప్టెంబరు 15 న కర్ణాటకలోని చిక్కబళ్లాపుర్ తాలూకాలో ఉన్న ముద్దెనహళ్ళి గ్రామంలో మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకటలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. 1881లో మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి బిఏ పూర్తి చేసిన విశ్వేశ్వరయ్య తర్వాత పుణే సైన్సు కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్ చదివారు. చదువు పూర్తయ్యాక గవర్నమెంట్ ఆఫ్ బాంబే ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమితులయ్యారు. తర్వాత దక్కన్ ప్రాంతంలో నీటిపారుదల వ్యవస్థను రూపొందించారు. ఈయన రూపకల్పన చేసిన ఆటోమాటిక్ వరద గేట్ల వ్యవస్థను 1903లో మొదటిసారిగా పుణే సమీపంలోని ఖడక్ వాస్లా వద్ద నెలకొల్పారు. వరదల సమయంలో ఆనకట్ట భద్రతను దృష్టిలో ఉంచుకుంటూనే అత్యధిక నీటిని నిల్వచేయడానికి ఈ వ్యవస్థ ఎంతగానో దోహదపడింది. విశ్వేశ్వరయ్య పనితీరును గుర్తించిన బ్రిటిష్ పాలకులు సింధు రాష్ట్రంలోని ప్రముఖ సుక్కూర్‌బరాజ్ జలాశయ నిర్మాణానికి ఇంజనీర్‌గా నియమించారు. నాలుగేళ్లలో సింధు నది నీరు సుద్నోరుకు చేరేలా చేశాడు. మైసూర్ సమీపంలో నిర్మించిన కృష్ణరాజ సాగర్ ఆనకట్టకు ఆయనే చీఫ్ ఇంజనీర్‌గా వ్యవహరించారు. 1908లో మూసి నదికి వరదలు వచ్చాయి. దీంతో హైదరాబాద్ నగరాన్ని వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు విశ్వేశ్వరయ్యను ఆహ్వానించి వరద సమస్యకు పరిష్కారం సూచించాలని కోరారు. నిజాం విన్నపం మేరకు హైదరాబాద్‌కు పటిష్టమైన మురుగునీటి పారుదల వ్యవస్థను ఆయన రూపొందించారు. మూసీ, ఈసీ నదులపై రిజర్వాయర్లను నిర్మించేలా ప్రణాళికలు రూపొందించి, హైదరాబాద్ నగరానికి వరద ముప్పు తప్పించారు. 1908లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఆయన మైసూర్ సంస్థానంలో దివానుగా పని చేశారు. భద్రావతి ఉక్కు కర్మాగారాన్ని లాభాల బాట పట్టించారు. ఆయన కృషిని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం సర్ బిరుదుతో సత్కరించింది. 1955లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' విశ్వేశ్వరయ్యను వరించింది. సివిల్ ఇంజనీరింగ్‌లో నూతన ఒరవడి సృష్టించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్మరించుకోవడం కోసం ఆయన జయంతి సెప్టెంబర్15 ను జాతీయ ఇంజనీర్స్ డే గా జరుపుకొంటున్నాం. ఈలాంటి మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## ఇంటర్ ఫలితాలలో నంద్యాల

# నారాయణ విద్యార్థుల ప్రభంజనం







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:** ఈ నెల 12 న విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో నంద్యాల నారాయణ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు 2025 ఇంటర్ లో మంచి ఫలితాలు సాధించిన సందర్భంగా నారాయణ కళాశాల విద్యార్థులు నంద్యాల జిల్లా లో ప్రథమ స్థానంలో నిలిచి నారాయణ కళాశాలల ఖ్యాతి పెంచారు. నంద్యాల జిల్లాలో నారాయణ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించడంతో డిస్ట్రిక్ట్ కోర్ డీన్ పి.లింగేశ్వర రెడ్డి , డీన్ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. నంద్యాల జిల్లాలో ప్రథమ మరియు ద్వితీయ సవంత్సరం ఫలితాలలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి నంద్యాల టౌన్ టాప్ గా నిలిచింది. అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ కె.కృష్ణా రెడ్డి, ఏ.జి.ఎం. డి.అంజన్ కుమార్ రెడ్డి లను మరియు అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు.ప్రథమ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ విభాగం లో శివ ప్రియ, తేజేశ్వర్ చెన్న 465/470 మార్కులతో నంద్యాల జిల్లాలో మొదటి స్థానం లో నిలిచారు అలాగే ఎం.దివ్య సిరి,వి.నాగ తేజ 464/470, 460 మార్కులకు పైగా 18 మంది, 450 కి పైగా 36 అలాగే 400 పైగా 148 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ బైపీసీ విభాగం లో జి.సరియు 436/440 మార్కులతో నంద్యాల జిల్లా ప్రథమ స్థానం లో నిలిచింది. షేక్ నసిఫా 431/440, ఫైజియా, ప్రీతీ బాయి 430/440 మార్కులు సాధించారు అలాగే 17 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ విభాగం లో సాయి గ్రీష్మంజలి 988/1000 మార్కులతో కాలేజీ **topper** గా నిలిచింది అలాగే 985/1000 వి.కేదారేస్వరి మార్కులు సాధించారు అలాగే 8 మంది విద్యార్థులు 980 మార్కులు పైగా సాధించారు. అంతేగాక తమ కళాశాలకు చెందిన 114 మంది విద్యార్థులు 900 మార్కులు పైగా సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ బైపీసీ విభాగం లో షైక్ సాబేరి 986/1000 మార్కులు,**A.**హర్షిత 983/1000, సుబ్బా హర్షిత 982/1000, 17 మంది విద్యార్థులు 900 మార్కులు పైగా సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.కృష్ణ రెడ్డి, ఏ జి ఎం డి అంజన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

# జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవ ఉచిత వైద్య శిబిరం

### -సాయి బాలాజీ నర్సింగ్ హోమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణ.

### -వైద్య సేవలు అందించిన ప్రముఖ నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి.



జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న డాక్టర్ మధుసూదన రావు.




ఉచిత మందులు అందజేస్తున్న వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:** శనివారం జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ సహకారంతో స్థానిక డేనియల్ పురం గేట్ దగ్గర ఉన్న సాయి బాలాజీ నర్సింగ్ హోమ్, హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి సంయుక్త నిర్వహణలో ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కార్యదర్శి డాక్టర్ పనీల్, సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ హరినాథ రెడ్డి, యశోద ఆసుపత్రి నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నంధ్యాలలో పలువురు వైద్యులు వివిధ సందర్భాలు పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగులకు, వృద్ధాశ్రమాలలో ఉన్న వృద్ధులకు, దేశ రక్షణలో సైన్యం,వాయుసేన, నేవీలలో పనిచేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఐఎంఏ తరపున నంద్యాల పట్టణ వైద్యులు ఉచిత ఓపిడి సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. డాక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ మూర్ఛ లక్షణాలు కనిపించినప్పుడు సరైన పరీక్షలు చేయించుకుని వ్యాధి స్థాయిని నిర్ధారించి సరైన మందులు క్రమం తప్పకుండా వేసుకోవడం ద్వారా మూర్ఛ వ్యాధి నుండి వచ్చే సమస్యలను నివారించవచ్చన్నారు. డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రి తరపున వైద్య శిబిరాలు భవిష్యత్తులో కూడా నిర్వహించి పేదలకు సేవలు అందిస్తామని అన్నారు.
డాక్టర్ వెంకటస్వామి దాదాపు 150 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెదడు గ్రాఫ్ పరీక్షను(ఈ ఈ జి) ఉచితంగా నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరం నిర్వహణలో బాలజీ నర్సింగ్ హోమ్ సిబ్బంది మధు, ఖాదర్, యశోద ఆసుపత్రి బాబయ్య పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పట్టం కట్టినది

# శ్రీమద్రామాయణం.

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.



**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 12:** ప్రజల అభిమతం మేరకే దశరథుడు శ్రీరాముడిని రాజుగా ప్రకటించాడని, అలాగే సగర చక్రవర్తి కుమారుడైన అసమంజుడు రాజు కావడాన్ని ప్రజలు అంగీకరించని పక్షంలో ప్రజాభిప్రాయానికి విలువనిచ్చి తండ్రి అయిన సగరుడు తన కుమారుడిని రాజ్యం నుండే తరిమి వేశాడని, ప్రజాస్వామ్యం యొక్క విలువను చాటిన సద్గ్రంథం శ్రీమద్రామాయణం అని, అందుకే యుగాలు మారినా తరాలు మారినా శ్రీమద్రామాయణానికి అంతటి ఆదరణ అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం, వీరాయిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శ్రీమద్రామాయణంపై వివరించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై జి.భానోజిరావు చేసిన ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకులు చంద్రశేఖర్, పురోహితులు యంబాయి పవనయ్య, పూజారి తిరుమలేశ్వర రెడ్డి, భజన మండలి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుంకన్న, యం. శ్రీనివాసులు రెడ్డి, హనుమంతు రెడ్డి, యు.శ్రీనివాసులు రెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, యం. చిన్నస్వామి రెడ్డి, యం. రామేశ్వర రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ దేవస్థానం పునః నిర్మాణం కోసం

# సహాయం అందించిన మిత్ర బృందం




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:** చామకాల్వ దెగ్గర గాల శ్రీ లక్ష్మి నరసింహ దేవస్థానం పునః నిర్మాణం దాతలు లేక మధ్యలో ఆగిపోవడంతో కూరకు రాజపవన్ ని సంప్రదించిగా వారి మిత్ర బృందం అయిన లయన్స్ క్లబ్ యువజన విభాగం,శ్రీ లక్ష్మి గణేష్ యూత్ మరియు మిత్రుల సహాయం తో సుమారు 26,000/- విలువ చేసే 100 బస్తాల సిమెంట్ దేవస్థానంకు అందించారు. ఈ సందర్బంగా మిత్ర బృందం మాట్లాడు దేవస్థానంకు నిర్మాణంకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయవలిసిందిగా కోరారు అలాగే సహాయం అందించిన మిత్రులకు పేరు పేరున ధన్యవాదములు తెలిపిన రాజ్ పవన్. ఈ కార్యక్రమంలో ప్రసాద్,డాక్టర్ బద్రిష్,రత్న కుమార్, వంకదార భరత్,పవన్, హర్ష, సందీప్ మరియు మిత్రులు పాలుగోన్నారు.

## ఇంటర్ ఫలితాలలో న్యూక్లియస్

# కళాశాల విద్యార్థుల ప్రభంజనం.

### -అధ్యాపకులకు,తల్లిదండ్రులకు రుణపడి ఉంటాము.

### -విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించాలి. -న్యూక్లియస్ కళాశాల వద్ద సంబరాలు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 12:** నంద్యాల పద్మావతీ నగర్ లోని న్యూక్లియస్ కళాశాలలో ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం జె.ఈ.ఈ., ఐ.పి.ఈ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎన్.వి.వాసుదేవరెడ్డి,ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఏటా న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తూ కళాశాలకు మంచిపేరు తెస్తున్నారని అన్నారు. విద్యార్థులకు మంచి చదువు చెపుతున్న అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇష్టపడి మంచి చదువులు చదివితే కళాశాలకు,దేశానికి,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని అన్నారు. విద్యార్థులు కు ఫ్లాట్ ఫామ్ ఇంటర్ మీడియట్ అన్నారు. ఇక్కడినుంచి విద్యార్థులు తమకు ఇష్టమైన డిగ్రీ కానీ ,బి టెక్,కోర్సులలో ఇష్టమైన బ్రాంచ్ లు ఎన్నుకొని మంచి ఉద్యోగం సంపాదించాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాపై నమ్మకం పెట్టుకొని చూపించినందుకు మంచి విద్యతోపాటు మంచి ర్యాంకులు సాధించేందుకు మా వంతు కృషి చేశామని అన్నారు. న్యూక్లియస్ కళాశాలను ఆదరిస్తున్న నంద్యాల ప్రజలకు పేరు,పేరు న కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫలితాలు వెలువడడంతో కళాశాల ఆవరణలో టపాకాయలు పేల్చి,విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థుల ఆనందానికి హద్దు లేకుండా పోయింది. మంచి అధ్యాపకులు,క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చని న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు నిరూపించారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 12:** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ముందుగా ఆలయ అర్చకులు నరసింహ చార్యుల బృందంచే భక్తిశ్రద్ధలతో స్వామి అమ్మవార్లకు చతుస్థానార్చన, చక్రస్నానం, ధ్వజా అవరోహణం, మహాపూర్ణాహుతి పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇసుక దోపిడీ కోసం గుండ్లకమ్మ గేట్లు ధ్వంసం

## వైకాపా నేతలపై మంత్రి గొట్టిపాటి సంచలన ఆరోపణలు



బాపట్ల, ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :- ఇసుక దోపిడీ కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని అంటూఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంచలన ఆరోణలు చేశారు.. అధికారంలో ఉండగా వైకాపా నేతలు అనేక అరచకాలకు పాల్పడ్డారని మండిపడ్డారు.బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. బల్లికురవలో ఈర్ల గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం సాగునీటి సంఘాల కమిటీ- సభ్యులతో మాట్లాడి దిశానిర్దేశర చేవారు.. ఎండాకాలం పూర్తి అయ్యేలోపు కాలువ పూడికతీత, మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇక, ఈ సందర్భంగా మంత్రి గొట్టి పాటి మాట్లాడుతూ.. వ్యవసాయం సీజన్ నాటికి పంట కాలువలు రైతులకు అందుబాటు-లో ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.. గుండ్లకమ్మ చుట్టు-పక్కల గ్రామాల ప్రజలతో పాటు- రైతాంగాన్ని కాపాడుకుంటాం అన్నారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లను విరగొట్టారని ఆరోపించారు.. గుండ్లకమ్మ నుంచి వైసీపీ నేతలు కోట్లాది రూపాయిల ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరమత్తుల కోసం నిధులు కేటాయించింది. గుండ్లకమ్మ ప్రాజెక్టులో 3 టీ-ఎంసీల నీటిని నిల్వ చేసి 20 లక్షల చేపపిల్లలను వదిలామని వెల్లడించారు.. జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కలిస్తున్నాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు..

# అమోనియా లీక్...పలువురుకార్మికులకు అస్వస్థత

నెల్లూరు,ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి : జిల్లాలో అమోనియా లీక్ ఘటన కలకలం సృష్టించింది. టీపీ గూడూరు మండలం అనంతపురం గ్రామంలో అమోనియా లీకైంది. వాటర్‌బేస్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో.. ఊపిరాడక కార్మికులు హుటాహుటిన పరుగులు తీశారు. ఈ ఘటనలో 10 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. అనంతపురం చుట్టుపక్కల గ్రామాలకు సైతం అమోనియా గ్యాస్ భారీగా వ్యాపించింది. అమోనియా గ్యాస్ లీక్‌తో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ముందు జాగ్రత్తగా అందరూ మాస్కులు ధరించారు. జనాలు ఇళ్లలోనే ఉండి తలుపులు, కిటికీలు వేసుకున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# టిటిడి గోశాలపై దుష్ప్రచారం

## మాజీ ఛైర్మన్ భూమనపై మండిపడ్డ మంత్రి ఆనం



కడప,ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి : టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫైర్ అయ్యారు.. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తిరుమలలో అన్ని పూజా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి... ఆగమ శాస్త్రము ప్రకారం అన్ని పూజా కార్యక్రమాలు చేపడుతున్నాం.. గోశాలలో కొన్ని ఆవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారం గోబెల్స్ ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు.. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోవును తల్లిగా భావిస్తారు... తల్లి లాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ- సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారు.. టీటీడీ గోశాలలో 230 మంది పరిచారకులు పనిచేస్తున్నారు... గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. గోవులు వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను భూతద్దంలో చూపిస్తున్నారన్నారు మంత్రి ఆనం.. టీ-టీ-డీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే వారు పనిగా పెట్టు-కున్నారని.. ఇది వారి అజ్ఞానానికే నిదర్శనం.. తల్లి గురించి మాట్లాడుతున్నారు మీరు.. మీకు మీ నాయకుడికి తల్లి గురించి తెలుసా? ఈ కొడుకుకు నేను ఎందుకు తల్లిగా ఉన్నానని బాధపడిన పరిస్థితి ఉంది కదా? అని ప్రశ్నించారు. అమ్మ అన్న పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు... టీ-టీ-డీలో ఎంత అవినీతిని మూట కట్టకున్నారో మీకు తెలుసా...? అని నిలదీశారు.. సనాతన ధర్మం గురించి, హిందూ ధర్మం గురించి నీ కుటు-ంబంలో నువ్వు అమలు చేస్తున్నావా..? అంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకు పడ్డారు..

# నిడదవోలులో వైసిపికి షాక్
# జనసేన వశమైన మున్సిపాలిటీ



కాకినాడ,ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 28 మంది కౌన్సిలర్లు ఉండగా.. ఇందులో 27 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఒక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ ఉండేవారు. అయితే, జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ కూడా లేకపోయినా మున్సిపాలిటీ జనసేన పార్టీ ఖాతాలోకి చేరింది. గత నెల 20వ తేదీన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు 17 మంది సంతకాలతో ఛైర్మన్ ఆదినారాయణపై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీ-సు ఇచ్చారు. అయితే, ఆ నోటీ-సు ఇచ్చినవారిలో ముగ్గురు కౌన్సిలర్లు జనసేన పార్టీలో చేరడంతో అవిశ్వాస తీర్మానానికి ఇచ్చిన నోటీ-సును జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తిరస్కరించారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమైంది.. జనసేన పార్టీలో చేరిన 14 మంది కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి కందుల దుర్గేష్.. పార్టీ సిద్ధాంతాలు, డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయలకు ఆకర్షితులై.. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ తో కలిపి 14 మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారని తెలిపారు. వీరందరి సహకారంతో నిడదవోలు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు మంత్రి కందుల దుర్గేష్. అయితే, నిడదవోలు కూడా జనసేన ఖాతాలోకి వెళ్లిపోవడంతో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది..

# అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

## 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించకోలేదు -బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి




విజయవాడ, ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు- పొడిచింది. మోడీ దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

# మొక్కలే శ్వాసగా...
# మొక్కలే ఆశగా

## జీవించిన వనజీవి పద్మశ్రీ రామయ్య



**వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం**
**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సిఎంలు**



ఖమ్మం,ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :: మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా..మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్పుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.

వనజీవి రామయ్య మృతికి పలువురు ప్రముఖలు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన అని చెప్పారు. వ్యక్తిగా మొక్కలు నాటి సమాజాన్నే ప్రభావితం చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. ఆయన మరణం సమాజానికి తీరని లోటు- అని పేర్కొన్నారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమన్నారు. వనజీవి రామయ్య మరణం పట్ల భారాస అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పచ్చదనం పరిరక్షణ కోసం వనజీవి చేసిన కృషిని స్మరించారు. ఆయన మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయిందన్నారు. పర్యావరణం కోసం ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని వివరించారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన అందించిన సహకారం గొప్పదన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామయ్య మరణ వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనైనట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. పచ్చదనం ప్రాధాన్యత చెప్పిన రామయ్య నేటితరానికి ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటు-న్నట్లు చెప్పారు. వనజీవి రామయ్య మరణం బాధాకరమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే సందేశమే ఆయన జీవిత సారాంశమని పేర్కొన్నారు. చెట్ల ఆవశ్యకత చెప్పిన రామయ్యే నిజమైన పర్యావరణ యోధుడని పేర్కొన్నారు. వనజీవి రామయ్య చూపిన మార్గం భావితరాలకు ప్రేరణ అని వివరించారు. పర్యావరణం కోసం జీఇతాంతం తపించిన వ్యక్తి వనజీవి రామయ్య అని ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన మరణం వృక్షరక్షణకు పాటుపడుతున్న వారికి తీరని లోటన్నారు. పెద్దగా చదువుకోకున్నా ప్రకృతిని ఆస్వాదించి, పరిరక్షించేందుకు చూపిన మార్గం అనుసరణీయమని అన్నారు. మనమంతా మొక్కలు నాటుతూ ముందుకు సాగడమే ఆయనకు అందించే నివాళి అని పవన్ కళ్యాణ్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

# రాష్ట్రం భగభగ

### రావిపాడులో 43.7, దరిమడుగులో 43.4 డిగ్రీల ఉష్ణోగ్రత
### నేడు 97 మండలాల్లో వడగాడ్పులు
### వాయవ్య గాలులతో వేడెక్కిన వాతావరణం



అమరావతి,ఏప్రిల్ 12, ఆంధ్ర ప్రగతి :కోస్తాతోపాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో శనివారం ఎండ మండిపోయింది. వాయవ్య గాలులతో వాతావరణం వేడెక్కింది. ప్రధానంగా మధ్య కోస్తాలో మధ్యాహ్న సమయంలో వడగాడ్పులు వీచాయి. పగటి ఉష్ణోగ్రతలు మూడు నుంచి ఏడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. 119 ప్రాంతాల్లో 41 డిగ్రీల కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పల్నాడు జిల్లా రావిపాడులో 43.7, ప్రకాశం జిల్లా దరిమడుగులో 43.4, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 43, తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.8, తూర్పుగోదావరి జిల్లా చిన్నాయిగూడెంలో 42.6, జంగమహేశ్వరపురంలో 41.8, బాపట్లలో 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 22 ప్రాంతాల్లో తీవ్రంగా, 73 మండలాల్లో మోస్తరు వడగాడ్పులు వీచాయి. ఆదివారం ఏలూరు, భీమడోలు, జీకొండూరు మండలాలతో పాటు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లోని 30 మండలాల్లో తీవ్రంగా, శ్రీకాకుళం నుంచి పల్నాడు వరకు 67 మండలాల్లో మోస్తరు వడగాడ్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో ఎండ తీవ్రత పెరుగుతుందని వాతావరణ నిపుణుడు తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 13 ఏప్రిల్ 2025


# అభిషేక్ చేశాడు



అభిషేక్ శర్మ (141)



## 40 బంతుల్లోనే శతకం-పంజాబ్‌కు షాక్
## 246 పరుగులను ఛేదించిన సన్‌రైజర్స్





శ్రేయాస్ (82),

హైదరాబాద్: ఇదీ సన్‌రైజర్స్ సత్తా.. అంటూ ఓపెనర్ అభిషేక్ శర్మ (55 బంతుల్లో 14 ఫోర్లు, 10 సిక్సర్లతో 141) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. రికార్డులను తిరగరాస్తూ సాగిన అతడి విధ్వంసానికి ఉప్పల్ స్టేడియం ఊగిపోయింది. కొడితే సిక్సర్ లేదంటే ఫోర్ అనే మాదిరిగా సాగిన బాదుడుకు, పంజాబ్ కింగ్స్ సాధించిన భారీ స్కోరు కూడా చిన్నబోయింది. దీంతో వరుసగా నాలుగు ఓటములకు చెక్ పెడుతూ రైజర్స్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం అందుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 245 పరుగులు చేసింది. శ్రేయాస్ (82), ప్రభ్‌సిమ్రన్ (42), ప్రియాన్ష్ (34), స్టొయినిస్ (34 నాటౌట్) వేగం కనబర్చారు. హర్షల్‌కు నాలుగు, ఎషాన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో సన్‌రైజర్స్ 18.3 ఓవర్లలో 2 వికెట్లకు 247 పరుగులు చేసి గెలిచింది. హెడ్ (66), క్లాసెన్ (21 నాటౌట్) రాణించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా అభిషేక్ నిలిచాడు.

246 పరుగుల ఛేదనలో సన్‌రైజర్స్ ఏ దశలోనూ వెనక్కితగ్గలేదు. ఓపెనర్ అభిషేక్ శర్మ వాయువేగంతో పరుగులు రాబట్టగా.. అటు మరో ఓపెనర్ హెడ్ చక్కగా సహకరించాడు. పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ఈ ఇద్దరూ వీరంగమే ఆడారు. అయితే 29 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అభిషేక్ క్యాచ్ అవ్వుటైనా అది నోబ్‌గా తేలడంతో బతికిపోయాడు. ఇక పవర్‌ప్లేలో 83 రన్స్‌తో జట్టు ఛేదన వైపు వేగంగా సాగింది. ఎట్టకేలకు 13వ ఓవర్‌లో హెడ్‌ను చాహల్ అవుట్ చేయగా తొలి వికెట్‌కు 171 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కానీ అదే ఓవర్‌లో సింగిల్‌తో అభిషేక్ 40 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి 'ఇది ఆరెంజ్ ఆర్మీ కోసం' అంటూ ఓ పేపర్‌ను చూపాడు. వన్‌డౌన్‌లో క్లాసెన్ క్రీజులోకి వచ్చినా అభిషేక్‌దే హవా సాగింది. బౌండరీలతో హోరెత్తిస్తూ లక్ష్యాన్ని వేగంగా కరిగించాడు. చివరకు 23 బంతుల్లో 24 రన్స్ కావాల్సిన వేళ అర్ష్‌దీపకు చిక్కాడు. ఆ తర్వాత క్లాసెన్ బౌండరీల హోరుతో మరో 9 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

పంజాబ్ దూకుడు: టాస్ గెలవగానే పంజాబ్ బ్యాటింగ్‌కు దిగగా.. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ శివాలెత్తారు. మధ్య ఓవర్లలో శ్రేయాస్, ఆఖర్లో స్టోయినిస్ ఫినిషింగ్‌కు పంజాబ్ అవలీలగా 220 స్కోరు దాటేసింది. అలాగే రైజర్స్ పేలవ ఫీల్డింగ్ కూడా భారీ స్కోరుకు దోహదపడింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ ప్రభ్ హ్యాట్రిక్ ఫోర్లతో ఆరంభమైంది. ఇక రెండో ఓవర్‌లో ప్రియాన్ష్ 6,4తో పాటు.. తర్వాతి ఓవర్‌లోనే అతడి 6,6,4తో జట్టు 18 బంతులకే 53 పరుగులతో వావ్ అనిపించింది. అయితే హర్షల్ ఓవర్‌లో సిక్సర్ బాదిన వెంటనే ఆర్య మిడ్ వికెట్‌లో నితీశ్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో తొలి వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆరో ఓవర్‌లో కెప్టెన్ శ్రేయాస్ సిక్సర్‌తో జట్టు పవర్‌ప్లేలో 89/1 స్కోరుతో నిలిచింది. కానీ తర్వాతి ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్‌ను కొత్త పేసర్ ఎషాన్ మలింగ అవుట్ చేశాడు. ఈ స్థితిలో శ్రేయాస్ బాధ్యత తీసుకుని రన్‌రేట్ తగ్గకుండా చూశాడు. నేహల్ (27)తో కలిసి మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించాడు. 12వ ఓవర్‌లో శ్రేయాస్ 6,4,6తో 20 రన్స్ సమకూరాయి. ఈ జోరుతో అతడు 21 బంతుల్లోనే తన ఫాస్టెస్ట్ ఫిఫ్టీని కూడా పూర్తి చేశాడు. వరుస ఓవర్లలో నేహల్ (27), శశాంక్ (2)ల వికెట్లను కోల్పోయినా శ్రేయాస్ దూకుడు తగ్గించలేదు. 17వ ఓవర్‌లో అతడి నాలుగు ఫోర్లతో జట్టు 200 దాటింది. అయితే తర్వాతి ఓవర్‌లో 5 పరుగులే ఇచ్చిన హర్షల్.. మ్యాక్స్‌వెల్ (3), శ్రేయాస్ వికెట్లతో ఝలక్ ఇచ్చాడు. కానీ ఆఖరి ఓవర్‌లో స్టొయినిస్ నాలుగు సిక్సర్లతో షమి ఏకంగా 27 రన్స్ సమర్పించుకున్నాడు.

---

# గుజరాత్ జోరుకు బ్రేక్

## 6 వికెట్లతో లఖ్‌నవూ విజయం గిల్, సుదర్శన్ శ్రమ వృథా



లఖ్‌నవూ: నికోలస్ పూరన్ (34 బంతుల్లో ఫోర్, 7 సిక్స్‌లతో 61) సుడిగాలి ఇన్నింగ్స్‌తో.. గుజరాత్ టైటాన్స్ నాలుగు వరుస విజయాల జోరుకు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్‌ఎస్‌జీ) బ్రేకులు వేసింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ 6 వికెట్ల తేడాతో గుజరాత్‌ను ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 180/6 స్కోరు చేసింది. శుభ్‌మన్ గిల్ (60), సాయి సుదర్శన్ (56) హాఫ్ సెంచరీలు వృథా అయ్యాయి. శార్దూల్ ఠాకూర్, బిష్ణోయ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో లఖ్‌నవూ 19.3 ఓవర్లలో 4 వికెట్లకు 186 పరుగులు చేసి నెగ్గింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' మార్‌క్రమ్ (58) కూల్‌గా ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. ప్రసిద్ధ్ కృష్ణకు 2వికెట్లు దక్కాయి. వరుసగా విఫలమవుతున్న కెప్టెన్ రిషభ్ పంత్ (21) ఓపెనర్‌గా రావడం విశేషం.

అలవోకగా..: ఓ మాదిరి లక్ష్య ఛేదనలో మార్‌క్రమ్, పంత్ తొలి వికెట్‌కు 38 బంతుల్లో 68 పరుగులతో అదిరే అరంభాన్నిచ్చారు. పంత్‌ను కృష్ణ అవుట్ చేసినా.. వన్‌డౌన్‌లో వచ్చిన పూరన్ ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడడంతో మ్యాచ్ వన్‌సైడ్‌గా మారింది. దీంతో ఎల్‌ఎస్‌జీ 114/1తో గెలుపు దిశగా దూసుకెళ్లింది. అయితే, మార్‌క్రమ్‌ను కృష్ణ వెనక్కిపంపడంతో.. రెండో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. చివరి 5 ఓవర్లలో గెలుపునకు 27 పరుగులు కావల్సి ఉండగా.. హాఫ్ సెంచరీ చేసిన పూరన్‌ను రషీద్ వెనక్కిపంపాడు. మిల్లర్ (7)ను సుందర్ బౌల్డ్ చేశాడు. కానీ, బదోని (28 నాటౌట్), సమద్ (2 నాటౌట్) 3 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించారు.

ఆరంభం అదిరినా.. : గిల్, సుదర్శన్ అదిరే అర్ధ శతకాలతో పటిష్ట పునాది వేసినా.. మిడిలార్డర్ వైఫల్యంతో గుజరాత్ 180 పరుగులకే పరిమితమైంది. ఓపెనర్లు గిల్, సుదర్శన్ తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో.. టైటాన్స్ రికార్డు స్కోరు చేస్తుందని భావించారు. కానీ, వరుస ఓవర్లలో సెటిల్డ్ బ్యాటర్లు పెవిలియన్ చేరారు. చివరి 8 ఓవర్లలో 60 పరుగులు మాత్రమే ఇచ్చి 6 వికెట్లు పడగొట్టారు. 13వ ఓవర్ తొలి బంతికి గిల్‌ను అవేశ్ క్యాచవుట్ చేసి.. జట్టుకు బ్రేక్ అందించాడు. ఆ తర్వాతి ఓవర్‌లో సుదర్శన్‌ను బిష్ణోయ్ పెవిలియన్ చేర్చడంతో టైటాన్స్ 122/2తో నిలిచింది. సుందర్ (2)ను బిష్ణోయ్ బౌల్డ్ చేయగా.. బట్లర్ (16)ను రాఠీ వెనక్కిపంపడంతో ఒక్కసారిగా సీన్ మారింది. ఆఖరి ఓవర్‌లో రూథర్‌ఫోర్డ్ (22), తెవాటియా (0)ను శార్దూల్ వరుస బంతుల్లో అవుట్ చేశాడు.



శుభ్‌మన్ గిల్ (60),

## శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రచారకర్తగా గుకేష్



భారత చెస్ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ చాంపియన్ గుకేష్ దొమ్మరాజును తమ విద్యాసంస్థల ప్రచారకర్త(బ్రాండ్ అంబాసిడర్)గా నియమించామని శ్రీచైతన్య విద్యాసంస్థ తెలిపింది. చిన్న వయస్సులోనే గుకేష్ సాధించిన అసాధారణ విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని శ్రీచైతన్య విద్యాసంస్థల సీఈవో సుష్మ బొప్పన ఒక ప్రకటనలో తెలిపారు. గుకేష్ ప్రేరణతో తమ విద్యార్థులు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తారన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు. బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక కావడంపై గుకేష్ దొమ్మరాజు సంతోషం వ్యక్తం చేశారు. చదరంగంలో విజయానికి ముందస్తు ప్రణాళిక, వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ ఎంతో కీలకమని, పోటీ పరీక్షలకూ ఇదే విధానం అవసరమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



# సురేఖ జోడీకి పసిడి

న్యూఢిల్లీ: తెలుగు ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా చాటింది. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో జరుగుతున్న ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ 1 పోటీల్లో రిషభ్ యాదవ్‌తో కలిసి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం కొల్లగొట్టింది. ఫైనల్లో సురేఖ-రిషభ్ జోడీ 153-151తో చైనీస్ తైపీ ద్వయం హువాంగ్ జో - చెన్ చి లున్‌పై విజయం సాధించింది. ఇప్పుడు సురేఖ గెలిచిన కాంపౌండ్ మిక్స్‌డ్ ఈవెంట్‌నే 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో ప్రవేశపెడుతున్నట్టు ఇటీవల అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ప్రకటించిన సంగతి తెలిసిందే. విజయవాడ ఆర్చర్ సురేఖకు ప్రపంచ కప్‌లో ఇది 11వ పసిడి పతకం.

# గాయంతో ఐపీఎల్ నుండి వైదొలిగిన గ్లెన్ ఫిలిప్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా వ్యక్తిగత కారణాల వల్ల జట్టును విడిచి స్వదేశానికి వెళ్లగా, తాజాగా న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ గాయంతో మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. గుజరాత్ టైటాన్స్ ఫ్రాంఛైజీ శనివారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫిలిప్స్ గజ్జ గాయంతో బాధపడటాన్ని గుర్తు చేస్తూ, అతను స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు తెలిపింది. ఈ సీజన్‌లో గ్లెన్ ఫిలిప్స్ గుజరాత్ టైటాన్స్ తరఫున ప్లేయింగ్ %శ×%లో భాగంగా లేను అయినప్పటికీ, %హా=ఎ%తో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యామ్నాయ ఫీల్డర్‌గా మైదానంలో ఉన్నాడు. పవర్‌ప్లే చివరి ఓవర్‌లో, పాయింట్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్, ఇషాన్ కిషన్ బలంగా కొట్టిన బంతిని ఛేజ్ చేసి తిరిగి విసిరే ప్రయత్నంలో గాయపడ్డాడు. ఈ క్రమంలో అతను భయంకర నొప్పితో నేలపై కుప్పకూలిపోయాడు. వెంటనే టీమ్ మెడికల్ సిబ్బంది స్పందించి, ఇతరులతో కలిసి ఫిలిప్స్‌ను మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు. దీంతో గుజరాత్ టైటాన్స్ శిబిరం నుండి ఇంటికి వెళ్లిన రెండవ విదేశీ ఆటగాడిగా గ్లెన్ ఫిలిప్స్ నిలిచాడు. అంతకుముందు కగిసో రబాడా వ్యక్తిగత కారణాలతో జట్టును వీడి స్వదేశానికి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. వరుసగా విదేశీ ఆటగాళ్లను కోల్పోవడం గుజరాత్ టైటాన్స్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఇప్పటికే ఈ సీజన్‌లో ఆకాంక్షలకు తగ్గ ప్రదర్శన చూపలేకపోతున్న టైటాన్స్‌కు, గ్లెన్ ఫిలిప్స్ వంటి ఆల్‌రౌండర్ అందుబాటులో లేకపోవడం మరింత అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉంది. ఇది జట్టు కాంబినేషన్లపై ప్రభావం చూపే ప్రమాదమూ ఉంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# రణబీర్ తో నటించాలనేది నా కోరిక



విజయ్ దేవరకొండ మూవీ 'అర్జున్ రెడ్డి' ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం ద్వారా షాలినీ పాండే హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంతోనే షాలిని మంచి గుర్తింపు పొందింది. షాలినీ పాండే స్టార్ హీరోయిన్ అవుతుందని అందరూ భావించారు. అయితే ఆ తర్వాత ఆమె చేసిన సినిమాలు పెద్దగా హిట్ కాకపోవడంతో రేస్ లో ఆమె వెనుకబడిపోయింది. ప్రస్తుతం ఆమె హిందీ, తమిళ సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తోంది. తాజాగా తనకు ఏ హీరోతో నటించాలని ఉందో షాలినీ పాండే ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ తో కలిసి నటించాలనేది తన కోరిక అని షాలినీ పాండే చెప్పింది. అతని కళ్లలో ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంటుందని, నటనలో ఒక మాయ ఉంటుందని తెలిపింది. రణబీర్ తో కలిసి ఒక్క రోజైనా పని చేయాలనేది తన కోరిక అని చెప్పింది. ప్రతి సినిమాలో రణబీర్ నటనలో మార్పు కనిపిస్తుందని కితాబునిచ్చింది.









# జాన్వీ కపూర్‌కు బిర్లా వారసురాలు 5 కోట్ల కాస్ట్లీ గిఫ్ట్...

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కాస్ట్లీ గిఫ్ట్ అందుకున్నారు. సుమారు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమె కానుకగా అందుకోవడం విశేషం. ఇంతకీ జాన్వీకు ఇంతంటి విలువైన బహుమతి ఇచ్చింది ఎవరో తెలుసా! బిర్లా వారసురాలు, ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా కూతురు అనన్య బిర్లా. జాన్వీ కపూర్, అనన్య బిర్లా చాలా కాలంగా మంచి స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ ప్రొడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టారు. అయితే, ఈ బ్రాండ్‌కు జాన్వీ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. తన బ్యూటీ ప్రొడక్ట్స్ బ్రాండ్ కు జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును ఆమెకు గిఫ్ట్‌గా పంపించారని సమాచారం. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది. దానిపై "ప్రేమతో, నీ అనన్య" అని రాసి ఉంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, జాన్వీ కపూర్ గతేడాది 'దేవర'తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలి సినిమాతోనే హిట్ కూడా అందుకున్నారు. ఆ తర్వాత ఈ బ్యూటీ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రంలో అవకాశం దక్కించుకుంది.



# విశ్వంభర 'రామ రామ సాంగ్' భక్తితో మెగా పాజిటివ్ వైబ్స్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'విశ్వంభర'. తాజాగా ఈ సినిమా నుంచి 'రామ రామ' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ను మేకర్స్ విడుదల చేశారు. ఎం.ఎం. కీరవాణి బాణీలు సమకూర్చిన ఈ పాటకు సరస్వతిపుత్ర రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించారు. శంకర్ మహాదేవన్, లిప్సికా ఆలపించారు. పాట వినసొంపుగా ఉండి, శ్రోతలను ఆకట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. శ్రీరాముడి గొప్పతనం ఈ పాటలో వివరించారు. అలాగే చిరు కూడా తనదైన గ్రేస్‌తో పాటకు డ్యాన్స్ చేయడం చూస్తుంటే ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం. కీరవాణి సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇక ఇప్పటికే విడుదలైన 'విశ్వంభర' టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు 'రామ రామ' పాట కూడా ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలను పెంచేసింది.

# 25న విడుదల కానున్న సారంగపాణి జాతకం

టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.




# డియర్ ఉమ' ట్రైలర్.. సమ్ థింగ్ స్పెషల్ అనేలా..



తెలుగమ్మాయి సుమయ రెడ్డి తన ఆల్ రౌండర్ టాలెంట్ తో ఇండస్ట్రీలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. రైటర్‌గా కథను రాసి, నిర్మాతగా డబ్బు పెట్టి, హీరోయిన్‌గా నటిస్తూ 'డియర్ ఉమ' అనే చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 18న విడుదలకాబోతుండగా, ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం మాట్లాడిన మాటలు సినిమాపై మంచి అంచనాలు పెంచాయి. ఇందులో హీరోగా పృథ్వీ అంబర్ నటించగా, దర్శకత్వం సాయి రాజేష్ మహాదేవ్ వహించారు. ట్రైలర్ చూస్తే సమ్ థింగ్ స్పెషల్ అనేలా ఉంది. హీరో ఒక సింగర్ కావాలని, హీరోయిన్ ఒక డాక్టర్ కావాలని కలలు కంటారు. అయితే ఇద్దరికి ఎదురైన సంఘటనల నేపథ్యంలో కథ నడవనుందని అర్థమవుతోంది. కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార ధోరణిపై ఓ బలమైన సందేశాన్ని సినిమాలో చూపించబోతున్నట్టు ట్రైలర్ నుంచే స్పష్టమవుతోంది. రథన్ సంగీతం, రాజ్ తోట సినిమాటోగ్రఫీ కూడా సినిమాకు హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా సుమయ రెడ్డి మాట్లాడుతూ.. "ఓ మంచి కంటెంట్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా చేశాను. కథ రాస్తున్నప్పుడు ఎంతో విశ్వాసంతో ముందుకు వెళ్లాను. నిర్మాత దొరకకపోయినా, మా అమ్మ నా వెనుక నిలిచింది. ఇది మా ఫ్యామిలీ టీం వర్క్. అందరూ కలసి చేశాం. ఏప్రిల్ 18న మా సినిమాను అందరూ చూసి సక్సెస్ చేయండి" అని పేర్కొన్నారు. హీరో పృథ్వీ అంబర్ మాట్లాడుతూ.. "తెలుగులో ఇది నా ఫస్ట్ మూవీ. సుమయ మామూలు హీరోయిన్ కాదు. రైటర్, ప్రొడ్యూసర్‌గా కూడా ఎంత కష్టపడారో చూశాను. నాకు 'దియా' సినిమా తర్వాత మంచి ఫాలోయింగ్ వచ్చింది. ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల మళ్లీ కలవాలన్న ఆశ ఉంది" అన్నారు. %యాశ్రీంశీ =ఘుం% - అక్కినేని ఫ్యాన్స్‌కి మరో వంద కోట్ల మూవీ...! మ్యూజిక్ డైరెక్టర్ రథన్ మాట్లాడుతూ.. "సుమయలో ఉన్న ప్యాషన్ నన్ను ఆకట్టుకుంది. మంచి కంటెంట్‌తో చేసిన సినిమా ఇది. పాటలు, ఆర్‌ఆర్ అన్నీ బాగా వచ్చాయి. మిగతా టీం కూడా ఎంతో శ్రమించి ఈ సినిమా చేశారని చెప్పగలను. ఏప్రిల్ 18న థియేటర్‌కు రండి.. 'డియర్ ఉమ'ను చూసి మాకు విజయాన్ని అందించండి" అని కోరారు. మరి ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.